UNIVERSAL LIBRARY
OU_204928
UNIVERSAL LIBRARY

సరస్వతీ గ్రంథమండలి : ౪౨

# న్యాయం

సోమంచి యజ్ఞన్నశాస్త్రి



పబ్లిషర్సు : అద్దేపల్లి అండ్ కో
సరస్వతీ పవర్ ప్రెస్
రాజమహేంద్రవరము

**OSMANIA UNIVERSITY LIBRARY**

Call No. T82
YISN

Accession No. T5731

Author యజ్ఞన్న శాస్త్రి, పెమ్మరాజు

Title వ్యాసం. 1955.

This book should be returned on or before the date last marked below.

సర్వహక్కులు
ప్రకాశకులవి

ప్రథమ ముద్రణము
1955

ఈ నాటకానికి గాల్సువర్దీ వ్రాసిన " జస్టిస్ "
అన్న నాటకం చాలవరకు ఆధారం.

— సో. య. శాస్త్రి

[illegible]

# వి జ్ఞ ప్తి

బొంబాయి నగరంలో వ్యాపార, ఉద్యోగాల నిమిత్తం ఆంధ్రులు వలస రావడం, మాతృభాషా పఠనానికి సౌకర్యాలు లేనందువల్ల యితరభాషల్లో వారిపిల్లలకి విద్య నేర్పించడం. దానివల్ల, ఆంధ్ర బాల బాలికలు కాలక్రమాన మాతృభాష విస్మ రించడం పరిపాటుగా వుండేది. ఈ పరిస్థితులు మార్చి, మాతృ భాషా వ్యాప్తికి పాటుపడాలన్న ఆవేదనతో, పట్టుదలతో, పందొమ్మిదివందల నలభై మూడో సంవత్సరంలో శ్రావణపూర్ణిమా శుభదినంనాడు, బొంబాయి ఆంధ్రులు, ఆంధ్ర ఎడ్యుకేషన్ సొస యిటీ స్థాపించారు. మూడుసంవత్సరాల్లో స్కూలు ఆరంభమై, ప్రతి సంవత్సరమూ పెరిగింది ; 1955 లో స్కూలుఫైనలుక్లాసు ప్రారంభ మవుతుంది.

స్కూలుతోపాటు బాధ్యతలూ పెరిగాయి. సంవత్సరానికి అయిదారువేల నష్టం విరాళాల రూపంగా వసూలు కావాలి. అద్దె కొంపలోవున్న స్కూలు స్వంతభవనంలోకి మారాలి. అనువైన స్థలం దొరికింది. భవనం లేవడమే తరవాయి.

విద్యాసంస్థలు ఏనాడూ స్వయం పోషకాలు కావు. ప్రజా, ప్రభుత్వ సహాయాలు అవసరం. బొంబాయి ఆంధ్రులూ, ప్రభు త్వమూ కూడా సహకరించి సహాయం చేస్తున్నా దానిపోషకం, కేవల బొంబాయి ఆంధ్రుల శక్తికి మించిన కృషిగా పరిణ

మిస్తోంది. ఆ మహత్తర కృషికి ఈ నా పుస్తకం ఒక చిన్న కానుక. దీనిని మిత్రులు అద్దేపల్లి నాగేశ్వరరావుగారు ఉచితంగా ముద్రించి ఆదాయం స్కూలుకి విరాళ మివ్వడానికి అవకాశం కలిగించారు. వారికి బొంబాయి ఆంధ్రుల తరఫున నా కృతజ్ఞతాభి వందనాలు.

లభించిన సహాయానికి కృతజ్ఞులం. కాని ఇంకా సహాయం కావాలి.

ఈ నాటకాన్ని ప్రత్యేకంగా నా అనుమతి కోరకుండా ఎవరైనా ప్రదర్శించుకో వచ్చును. ప్రదర్శించినప్పుడు మాత్రం కనీసం అయిదురూపాయలయినా స్కూలుకి విరాళంగా పంపించాలని ప్రార్థన.

బిడ్డలు తమ కాళ్ల మీద నిలబడే దాకా తల్లిదండ్రుల సహాయం అపేక్షించడంలో అసంగతం, ఆశ్చర్యం లేదు. కనుక దూర రాష్ట్రాలలోవున్న ఆంధ్రమాత బిడ్డలం మాతృరాష్ట్రంనించి, ప్రభుత్వం నించి ఇతోధికంగా సహాయం కోరుతున్నాము. ఆదరణతో చేరదీసి విరాళా లిచ్చి, పాఠశాలాభివృద్ధికి తోడ్పడగల రని ఆశిస్తున్నాము.

విరాళాలు, ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసయిటీ కార్యదర్శి పేర [Ex - Military hutment T. 57, Sion Road Bombay 22] పంపితే కృతజ్ఞతతో స్వీకరింపబడగలవు.

# న్యాయం

# పాత్రలు

రాఘవయ్య — ప్లీడరుగారు.

రాజారావు — ప్లీడరుగారి కొడుకు. కొత్తగా ప్లీడరుపనిలో ప్రవేశించాడు.

రామయ్య — ప్లీడరుగారి పెద్దగుమాస్తా.

మోహనరావు — ప్లీడరుగారి మూడోగుమాస్తా.

ఫిర్యాదితరఫు ప్లీడరు, ముద్దాయితరఫు ప్లీడరు, జడ్జిగారు, కోర్టు గుమాస్తా, కోర్టుబంట్రోతు, జూరీమనుష్యులు, జైలు సూపరింటెండెంట్, హెడ్ వార్డరు, ఒకరిద్దరు వార్డర్లు.

వెంకడు — ఓ ఖైదీ.

సుందరమ్మ — మోహనరావు ప్రేమించిన స్త్రీ.

# న్యాయం

···○···

## మొదటి అంకం

[ప్లీడరుగారి ఆఫీసు. వీధిమీదికి కనిపిస్తున్న గదిలో పెద్ద గుమస్తా రామయ్య కూచుని వ్రాసుకుంటూ వుంటాడు. ఈ గదినించి రెండు ద్వారాలు కనిపిస్తాయి. ఒకటి ప్లీడరుగారి గదికి; రెండోది చిన్న గుమస్తాలు కూచునే గదికి

సుందరమ్మ ప్రవేశిస్తుంది. రామయ్య తలెత్తకుండా వ్రాసుకుంటూ వుంటాడు]

సుందరమ్మ — దండాలండి.

రామయ్య — (కళ్ళజోడుమీదినించి పరికించి చూస్తూ) ఏవూరు మనది?

సుంద — మోహనరావుగారున్నారాండి!

రామ — ఇంకా రాలేదు. పనేదైనా వుంటే నాతో చెప్పొచ్చు.

సుంద — ఏమీ లేదులెండి. సొంత వ్యవహారం.

రామ — టట్ టట్. సొంతవ్యవహారాలు మాట్లాడుకోడం కోసం ఆఫీసుకొస్తే ఎలా? చాలా పనితొందరలో వున్నాము. అసలతను సరిగా వేళకి రాడు. తరవాత సొంత వ్యవహారాలు

పెట్టుకు కూచుంటే ఎలా నడుస్తుంది! అవన్నీ ఇంటి దగ్గిర కానిచ్చుకోకూడదూ!

సుంద — ఇంటిదగ్గిర లేరండీ!

రామ — ఇంటిదగ్గిరా లేక ఆఫీసుకీ రాక ఏం చేస్తున్నట్టు!

సుంద — నన్నేం చెయ్యమంటారండి?

రామ — బాగుంది! అది నేనేం చెప్పను?

సుంద — చాలా తొందర వ్యవహారమండి.

రామ — అంత నిక్కడ లేందే! నాతో చెప్పనంటావాయిరి. మరి, నన్నేం చెయ్యమంటావమ్మా?

సుంద — వచ్చేదాకా కూచుంటాలెండి.

రామ — అదోటా!

సుంద — (కన్నీళ్లు తుడుచుకుంటూ) కనికరించాలి. నా ప్రాణం రక్షిస్తారు.

రామ — (తెల్లబోయి) ప్రాణం రక్షించడ మేమిటి?

(ఒక్క నిమిషం నిశ్శబ్దం. మోహనరావు ప్రవేశిస్తాడు)

రామ — అమ్మయ్య! అతనే వొచ్చాడు. త్వరగా తేల్చేసుకోండి. ఈ వ్యవహారం నా కేం నచ్చలేదు. ప్లీడరుగారు అసలే చండశాసనుడు. ఇలాంటివి కంటబడ్డాయంటే రుద్రుడయిపోతాడు.

[కట్టిపట్టుకుని యజమాని గదిలోకి వెళ్ళిపోతాడు.]

సుంద — (సన్నని గొంతుకతో) మళ్ళీ తాగుడు మొదలెట్టాడు. రాత్రి నాగొంతు నులిమి చంపెయ్యడానికి ప్రయత్నించాడు. ఆయన నిద్దరలేవకముందే పిల్లలతో బయటపడి వొచ్చేశాను. మీ యింటికి వెళితే నువ్వు కనిపించలేదు. అంచేత ఆఫీసుకే వొచ్చాను.

మోహ — నే యిల్లు మార్చేశాను.

సుంద — రాత్రి మన ప్రయాణముందా ?

మోహ — ఓ టిక్కెట్టు కొనేశాను. పదకొండు గంటలకి స్టేషనుదగ్గిర కలుసుకో. మన వివాహం ఇది వరకే జరిగిందని మాత్రం మరిచిపోకు.

సుంద — వెళ్ళడానికి భయపడ్డం లేదుకదా !

మోహ — మీసామానంతా సిద్ధంగా వుందా ?

సుంద — ఎక్కడ నిద్దరలేచిపోతాడో అన్న భయంచేత అన్నీ అక్కడే వొదిలేశాను. తిరిగి ఇంటి చుట్టుపక్కలకి వెళ్ళలేదు.

మోహ — ( దెబ్బతిన్నట్టు ) అంతసొమ్మూ వృథాఅయిపోయి నట్టే ! ఎంతకావాలిప్పుడు ?

సుంద — పదిహేనురూపాయలు చాలనుకుంటా !

మోహ — మనం ఎక్కడికి వెళుతున్నామో మాత్రం ఎవరికీ తెలియనివ్వకు. అక్కడికి వెళ్ళినతరువాత మనకష్టాలన్నీ మరిచిపోగలం.

సుంద — నీకు కష్టంగా వుంటే చెప్పు. నీకు కష్టం కలిగించడం కంటె నేను ఇక్కడే వుండిపోయి ఈరాక్షసుడి చేతుల్లో చచ్చి పోవడమే మంచిది.

మోహ — మనం వెళ్ళితీరాలి. ఏమైతే అదవుతుంది. నువ్వు నాతో వుంటావుకదా!

సుంద — ఇప్పుడైనా ఫరవాలేదు. నువ్వుఅంటే చాలు. మించిపోయింది లేదు.

మోహ — కావలసినంత మించిపోయింది. (జేబులోనించి డబ్బు తీసియిస్తూ) యిదిగో పదిహేను రూపాయలు. వదకొండు గంటలకి రావడం మాత్రం మరిచిపోకు. సుందరీ! (అని ఉద్రేకంతో కౌగలించుకొంటాడు. ఇంతలో రామయ్యాగారు రావడంచూసి విడిపోతారు. రామయ్య తాపీగా కుర్చీమీద కూచుని—)

రామ — నచ్చలేదు వ్యవహారం!

మోహ — మళ్ళీ ఇలాంటిది జరగదండి.

రామ — ఆఫీసులోనే!

[మోహనరావు జవాబివ్వలేదు]

అర్థమయిందా! ఏదో దుఃఖంలో వున్నట్టు కనిపించడంవల్ల ఈమాటుకి కనికరించాను. (డ్రాయరు లాగి, ఓపుస్తకం బయటికి

న్యాయం.

తీసి) ఇది చదువు. "పరిశుద్ధ జీవనము" అని చాలా బాగా రాశారు.

మోహ — కృతజ్ఞుణ్ణి!

రామ - ఇలా చూడు! సుబ్బారావు వొదిలివెళ్ళిన పని పూర్తి చేశావా?

మోహ — రేపటితో పూర్తవుతుంది.

రామ — అప్పుడే వారమయింది. అతను వెళ్ళి. సొంతవ్యవహారాల్లో ఆఫీసుపని అశ్రద్ధ అయిపోతోంది. ఇలా అయితే ఇహ జరగదుసుమా! ఇక్కడికి ఆవిడొచ్చినట్టు చెప్పననుకో ...కాని.

మోహ — చాలా కృతజ్ఞుణ్ణి. (లోపలకి వెళిపోతాడు)

[ రాజారావు లోపలి కొస్తాడు. అరవై ఏళ్ళు వుంటాయి. కులాసాగా జీవితం గడిపేద్దామని ప్రయత్నం చేసే మనిషి ]

రాజా — ఏం రామయ్యగారూ! అంతా కుశలమా?

రామ — ఆఁ.

రాజా — నా న్నొచ్చాడా?

రామ — ఏడుగంటలవించీ ఇక్కడే వున్నారు.

రాజా — ఏగ్జిబిషన్ చూడ్డానికి వెళ్ళా!

రామ — అయిందీ! సరేగాని, ఈ కవులు కాగితాలు పార్టీకి పంపించమంటావా?

రాజా — నాన్న ఏమన్నాడు ?

రాము — ఈమాత్రందానికి ఆయన్ని బాధపెట్టడం ఎందుకు ?

రాజా — మనం అజాగర్తగా వుండకూడదు.

రామ — అతిస్వల్పవిషయుం. ఫైనా గిట్టదు. నువ్వు చేసిపారేద్దూ.

రాజా — నాన్నదగ్గిరికే పంపేద్దూ. నా నెత్తిమీదెందుకీబాధ్యత ?

రాము — నీయిష్టం. మరి ఇవి . ఇంటితగాదా : కాగితాలు రాయడం పూర్తయిపోయింది.

రాజా — నాకు తెలుసు అందులో ఆ కొస్త స్థలం చేర్చకుండా ఉంచేనే మంచిదని నా అభిప్రాయుం.

రామ — దాన్నిగురించి నువ్వు గొడవపడనక్కర్లేదు. మనం ఏది చేసినా "లా" మనపక్షం చూసుకునే చేస్తాం మీనాన్న అవునంటే, కాదనడానికి ఇక్కన్నా ధైర్యముందా ?

[ అంటూవుండగా రాఘవయ్యగారు లోపలికొస్తారు అరివయ్యేళ్ళుంటాయి
తెల్లమీసాలు. చేతిలో, మాటలో రాజరీవి స్ఫురిస్తూ వుంటుంది ]

రాము — నేనిప్పుడే ఈ కాగితాలు మోహనరావుచేత నాన్న రాయించి తీసికొస్తా. (అని లోపలికి వెళతాము )

రాజా — ఇంటి తగాదా...

రాఘ — గ్రంథం నడిపించవలసిందే .... నువ్వు మనవి బాంకులో నాయుగువొందలకిపైగా వుందని చెప్పినట్టు జ్ఞాపకం :

రాజా — అవునూ !

రాఘు — మూడుపండల యాభయ్యొకటే లెక్క తేల్తోంది ? ....ఈమధ్య కొత్తలెక్క లేమి లేవు. లెక్కలపుస్తకం ఇలా తీసుకురా.... ( రాజారావు లెక్కలపుస్తకం తీసుకొస్తాడు.) చదువుతాను. సరిచూడు. అయిదు. యాభై నాలుగు. ఏడు. అయిదు. ఇరవై ఎనిమిది. ఇరవై. తొంభై. పదకొండు. యాభై రెండు. డెభై ఒకటి ...సరిగ్గా ఉన్నాయా ?

రాజా — అర్థమవడం లేదు. నాయుగొండలోపైగా వున్నట్లు నాకు బాగా తెలుసు.

రాఘు — ఇలా తే. (అని పుస్తకం తిరగవేస్తూ) ఏం తొంభై రూపాయల లెక్కేమిటి ?

రాజా — ఎవరు వ్రాసింది ?

రాఘు — నువ్వే.

రాజా — ( పుస్తకం పుచ్చుకుని చూస్తూ ) జ్ఞాపకం ఏమీ. గోవిందంగారి ఇంటికి వెళ్ళిన రోజు క్రితం శుక్రవారం వెళ్ళి మంగళవారం తిరిగొచ్చాను జ్ఞాపకముందా ? కాని, నాన్న . నే తీసుకున్నది తొమ్మిది రూపాయలే. సరిగ్గా నాకిప్పుడు ... పోయింది. ఇంటికొచ్చేటప్పటికి అర్ధణా మిగిలింది

రాఘు — ఆలెక్క చూడరే ..( పుస్తకం పుచ్చుకు తిరగేస్తూ ) సరిగ్గానే వున్నట్టుందే ? ఆరోజున సొమ్ము తీసుకొచ్చిం దెవరు ?

రాజా — (జ్ఞాపకం చేసుకుంటూ) ఆరోజున .... రెడ్డిగారి బిల్లు....వసూలురాస్తున్నాను....ఊ....రామయ్య కిచ్చాను చెక్కు. సొమ్ము తెమ్మని.

రాఘ — ఈఅక్షరాలు జాగ్రత్తగా చూడు. దస్తూరీ ఏదేనా ?

రాజా — రాత నాదానిలాగే వుంది చూడ్డానికి. (పరీక్షించిచూసి) నా అక్షరాలు కొంచెం వెనక్కి తిరుగుతాయి. ఇవి ముందుకి తోసుకొస్తున్నట్టున్నాయి. నే తొమ్మిదిరాస్తే ఎవరో తొంభై కింద దిద్దినట్టుంది.

[రామయ్య గదిలోకొస్తాడు]

రాఘ — అతన్నే అడుగుతేసరి। చూడు. రాజారావుకి చెక్కు మార్చి సొమ్ము తీసుకురావడం జ్ఞాపకముందా ? కిందటి శుక్రవారం.

రామ — (తడుముకోకుండా) ఆ తొమ్మిది రూపాయలు.

రాఘ — ఇది చూడు. (అవి చెక్కుబుక్కు అందిస్తాడు)

రామ — ఊహూఁ. తొమ్మిదిరూపాయలే. అప్పుడే ఫలహారం తెప్పించుకున్నా. ఫలహారం వేడిగా ఉంటేనే నాకిష్టం. చెక్కు సుబ్బారావుకిచ్చి సొమ్ము తీసుకరమ్మన్నా: తీసుకొచ్చాడు. అన్నీ రూపాయినోట్లే. జ్ఞాపకముందా ! జట్కావాడి కివ్వడానికి మళ్ళీ చిల్లర మార్చవలసొచ్చింది. నన్ను చూడనివ్వండి. తప్పు చెక్కు తీసినట్టుంది.

రాజా — ఊహూ.

రామ — తమాషాగా వుందే మరి!

రాఘ — నువ్వు సుబ్బారావు కిచ్చావు. సుబ్బారావు సోమ వారంనాడు రంగూ నెళ్ళిపోయాడు. తెలిసిందా సంగతి!

రామ — (మనస్సు చివుక్కుమనగా) అలాఅయితే నేరం జరిగిందన్నమాట. అబ్బేబ్బే! మన ఆఫీసులో నేరాలేమీ జరగవే ...

రాజా — అలా అయితే బాగానే వుండును!

రామ — నే నిక్కడున్న ఇరవైతొమ్మిదేళ్లలోనూ అలాటి దెప్పుడూ జరగలేదుకదా!

రాఘ — చాలా తెలివితేటలతో చేశాడు పని. అంకెలు వ్రాసినతరవాత జాగా విడిచిపెట్టకూడదని ఇది నీకు పాఠం. తెలిసిందా!

రాజా — అవునూ ...అప్పుడు చాలా తొందరలో వున్నా....

రామ — (మొహం చిన్నబుచ్చుకుని) ఏమిటో నామనస్సంతా పాడయిపోయింది.

రాఘ — కౌంటర్‌ఫాయిల్‌కూడా మార్చాడు. చాలా ఆలో చించి చేసిన పని సుబ్బారావు వెళ్ళిన ఓడపేరు?

రామ — 'సిటీ ఆఫ్ రంగూన్'.

రాఘ — టెలిగ్రామిచ్చి, రంగూను చేరగానే అరెస్టుచేయిం చాలి. ఇంకా చేరివుండదు.

రాము — వారి కుటుంబంగతి! వాణ్ణి చూస్తే నాకు చాలా ఇష్టంగా వుండేదికూడా! శ్రీరామచంద్రా! పైగా ఈ ఆఫీసులో!!

రాజా — బాంకుగుమాస్తాని కనుక్కోనా?

రాఘు — ఇక్కడి కోమాటు తీసుకురా. పోలీసుకి కబురు చెయ్యి.

రాజా — పోలీసుకే!....(అని బయటికి వెళిపోతాడు)

రాఘు — సత్ప్రవర్తనవల్ల ప్రయోజనం ఉందంటావా, లేదంటావా?

రాము - మీఉద్దేశం తిన్నగా బోధపడటం లేదు.

రాఘు — నిన్ను తిన్నగా ఎరగనివాళ్లకి నీకథ కట్టుకథలా వుంటుంది. ఏం?

రాము — అవుననుకోండి. (అని విరునవ్వు నవ్వుతాడు. హఠాత్తుగా విచారపుమొహం పెట్టి) నాకు చాలా కష్టంగా వుందనుకోండి ...నా కన్నకొడుకే ఇలాటిపని చేశాడా అనిపిస్తోంది.

రాఘు — ఛండాలంపని. ఏం?

రాము — కలతపెట్టేస్తుంది. అంతా సవ్యంగా నడుస్తూవుంటే ఇలాటి దేదో జరుగుతుంది. ఇవాళ నాకు టిఫినేం సయిస్తుంది మరి!

రాఘు - అంత కష్టంగా వుందీ!

రాము — ఇలాటి దేదన్నా జరిగితే, ఆరోజంతా భగవధ్యానం చేస్తేనేకాని నామనసు కుదుటపడదనుకోండి. శంభో, మహాదేవ,

శంకరా, దీనదయాళో.. (రహస్యం చెబుతున్నట్టు) వాడి నేదో అపుకోలేని దురాశ కలిగుండాలి.

రామ — అప్పుడే అనెయ్యకు। అతనే నేరంచేసినట్టు నిర్ధారణ కానిదే....

రామ — ఇలాటిది చెయ్యడమా....కావాలంటే, ముష్టెత్తుకో కూడదూ। నాదో నెలజీతం పారేద్దును. శంభోశంకరా....

రాఘ — గుమాస్తా రాగానే కబురుచెయ్యి. ..

రామ — ....దీనదయాళో .. జగద్రక్షకా........(సుందరమ్మ లోపలికొస్తుంది) మళ్లీ తయారయావూ, అసలే గొడవల్లో పడి చస్తూవుంటే... ఇప్పు డెవర్నీ చూడ్డానికి వీల్లేదు.

సుంద — ఒక్క నిమిషమేనండి.

రామ — వెళ్లవమ్మా చెబుతూవుంటేను....ఒక్కనిమిషం లేదు, అరనిమిషం లేదు.

సుంద — మరెలాగండి। చూసితీరాలి.

రామ — పీకలమీది కొచ్చిందిరా బాబూ। "గురువులరాక, దాసిమృతి" అన్నట్టు....చంపక అలా పయ్యన గేటుదగ్గిర కాసుకు కూచోవమ్మా....బయట కొచ్చినప్పుడు పట్టుకుందువుగాని.... (సుందరి వెళిపోతుంది.) శంభో శంకరా....ఇదెక్కడి లంపటం సంపాదించుకున్నాడంట, ఈ మోహనరావు ...దీనదయాళో....

[బాంకు గుమాస్తా, రాజారావు లోపలికొస్తారు]

రామ — మీనాన్న లోపలున్నారు....(రాజారావు లోపలికి వెళ్ళిపోతాడు) (గుమాస్తాతో) కూచోండి. అనవసరంగా మిమ్మల్ని బాధపెడుతున్నాం....

గుమా — నాకు ఆచెక్కు బాగా జ్ఞాపకముంది. అంతా సరిగ్గా ఉన్నట్టే కనిపించింది.

రామ — చూశారా! కాలం మంచిది గాకపోతే అలా చెడు బుద్ధులు పుట్టుకొస్తూవుంటా యనుకోండి....

గుమా — అవునవును.

రామ — (రాఘవయ్యగారి గదికేసి చూస్తూ) చిన్నవాడే అనుకోండి....ఇదివరకు చాలామాట్లు చెప్పాను. చెక్కు రాయడంలో జాగ్రత్తగా వుండాలి, అంకెలతరవాత జాగా విడిచిపెట్ట కూడదని. అయినా ఏమన్నా లక్ష్యముంటేనా ?

గుమా — మొహం గుర్తుపట్టగల ననుకుంటా. చిన్నవాడే....

రామ — మీ కిప్పుడు అతన్ని చూపించలేము బహుశా!

[ రామయ్య, రాజారావు గదిలోనించి పైకొస్తారు ]

రాఘ — నన్నూ, మా అబ్బాయినీ, రామయ్యనీ చూశారు. మాలో ఎవరూ కాదుకదా!

గుమా — (నవ్వుతో, తలూపుతో) అబ్బే కాదండి.

రాఘ — (రామయ్యతో) మోహనరావుని పిలు.

రామ — అనవసరంగా అతనెందుకండీ. అసలే భయస్థుడు. అందులో ఈమధ్య....

రాఘ — అలా అంటే ఎలా ? సందేహనివారణ చేసుకోడం అతనికే మంచిది। ఈ వ్యవహారం అంతు కనిపెట్టాలిగదా, ఎలాగాను.

రామ — అవునసుకోండి ...(అని నీళ్లు నములుతాడు)

రాఘ — ఊ, పిలు....

రామ — (ఇహ చేసేదేమీ లేక)....మోహన్‌రావ్ । ఆ కవులు కాగితాలు ఇలా తీసుకురా, ఓమాటు ।

మోహ — (లోపలినించి) వొస్తున్నా. (అని కాగితాలకట్ట తీసుకొచ్చి రామయ్యగారిచేతికిస్తాడు.)

రామ — సరే. ఆ మిగిలిన పనికూడా త్వరగా పూర్తిచేసెయ్యి ।

[మోహనరావు లోపలికి వెళిపోతాడు రాఘవయ్య గుమాస్తావేపి చూస్తే గుమాస్తా 'ఇతనే' అని తలూపుతాడు]

రాఘ — విజం. మనం అనుకున్నది కాదేయిది ।

గుమా — నిశ్చయంగా. నన్ను గుర్తుపట్టాడు. పారి పోడుకదా ।

రామ — వెళ్లాలంటే, మనముందునించే వెళ్లాలి. మరోదారి లేదులెండి. (అని మోహం చాలా విచారంగా పెట్టేస్తాడు)

[ తలుపు తీసుకొని మోహనరావు బయటికి కొస్తాడు. ]

రాఘు — ఎక్కడికి ?

మోహ — ఇప్పుడే వొస్తా.

రాఘు — ఒక్క రెండునిమిషా లుండు. ఈ కవులువిషయం మాట్లాడాలి.

మోహ — అలాగే. (అని తిరిగి గదిలోకి వెళిపోతాడు)

గుమా — సొమ్ము పట్టు కెళ్లింది ఇతనేనని, అవసరమైతే, ప్రమాణంచేసి చెప్పగలను. ఆరోజున నే టిఫినుకి వెళ్లకమునుపు ఇచ్చిన ఆఖరిచెక్కది. బాగా జ్ఞాపకముంది. నే వెళ్లొస్తా. కావలసినప్పుడు కబురు పంపించండి. (అని వెళ్లిపోతాడు.)

రాజా — ఏం చేద్దా మిప్పుడు !

రాఘు — మోహనరావుని రమ్మను....ఆ చెక్కు బుక్కు నాచేతికియ్యి !

రామ — తలా తోకా తెలీడంలేదు....సుబ్బారావు చేశా డను కున్నాంగా !

రాఘు — చూద్దాం !

రాజా — నాన్నా ! ఒక్కనిమిషం బాగా ఆలోచించావా ?

రాఘు — రమ్మను లోపలికి !

రామ — (గదిదగ్గిరికి వెళ్లి) ఒకమాటు ఇలా రా.

మోహ — (వస్తూ) ఏం ?

[illegible]

రాఘ — (హఠాత్తుగా అతనివైపు తిరిగి) ఈ చెక్కు నీకు గుర్తుందా ?

మోహ — గుర్తులేదండి !

రాఘ — తిన్నగా చూడు. జ్ఞాపకం తెచ్చుకో....కిందటి శుక్రవారం మార్చావు.

మోహ — అదా ! సుబ్బారావు ఇచ్చిందా ?

రాఘ — అవును. నాకు తెలుసు. మళ్లీ నువ్వు సుబ్బారావుకే సొమ్ము ఇచ్చేశావు. ఏం ?

మోహ — అవును.

రాఘ — నీకు సుబ్బారావు ఇచ్చినప్పుడు సరిగ్గా యిలాగే వుందా ?

మోహ — ఉందే అనుకుంటా !

రాఘ — రాజారావు తొమ్మిది రూపాయలకి చెక్కు రాశాడని తెలుసుకాదూ నీకు ?

మోహ — కాదు. తొంభై.

రాఘ — (గద్దిస్తూ) తొమ్మిది !

మోహ — నాకు అర్థంకావడం లేదు.

రాఘ — అంటే, సుబ్బారావో, నువ్వో చెక్కు దిద్దేశారు.

మోహ — నే........నే.

రాఘ — అహహః. తొందరలేదు. ఆలోచించుకుని మరీ మాట్లాడు.

మోహ — (తేరుకుని) నేను కాదు ఆపని చేస్త!

రాఘ — రాజారావు ఈచెక్కు రామయ్యకి ఒంటిగంట కిచ్చాడు. అప్పుడే అతను టిఫిన్ తెప్పించుకున్నాడు కనక, మన కాసంగతి తెలుసు.

రామ — దాన్ని వొదిలిపెట్టలేకపోయాను!

రాఘ — అదే. అంచేత సుబ్బారావు కిచ్చాడు. నువ్వు ఒంటిగంటాపదిహేను నిమిషాలకి చెక్కు మార్చి సొమ్ము తీసుకున్నావు. గుమాస్తా టిఫినికి వెళ్లకపూర్వం ఇచ్చిన ఆఖరిచెక్కు యిదికనక ఆసంగతి తెలుసు.

మోహ — అవును. సుబ్బారావుస్నేహితులు ఎవరో అక్కడుండడంవల్ల చెక్కు మార్చుకురమ్మని నాచేతి కిచ్చాడు.

రాఘ — అయితే నువ్వు సుబ్బారావు చేశాడంటావు ఈనేరం!

మోహ — నాకేమీ తెలీకుండావుంది.

[ రాజారావు తండ్రి చెవులో ఏదో చెబుతాడు ]

రాఘ — సుబ్బారావు శనివారం తరవాత మళ్లీ ఇక్కడికొచ్చాడా?

రామ — (మోహనరావుకి సహాయం చేద్దామనే ఆత్రుతతో) ఊహుం. సోమవారం ఉదయమే వెళ్లిపోయాడు.

రాఘ — ఏం, మోహనరావు: వొచ్చాడా?

మోహ — (హీనస్వరంతో) రాలేదు.

రాఘ — అలా అయితే, ఈ కౌంటర్ ఫాయిల్‌లో అక్షరాలు మంగళవారంతరవాత ఎవరు దిద్దారు ?

రామ — అదేమిటి ?

రాఘ — సంగతంతా తేలిపోయింది. ఈ చెక్కు-బుక్కు శుక్రవారంనించి, మంగళవారం రాజారావు తిరిగొచ్చినదాకా, అతని జేబులోనే వుండిపోయింది....ఇప్పుడుకూడా ఈనేరం నువ్వు చెయ్యలేదనే అంటావా ?

మోహ — లేదు. లేదు. నేనే చేశాను ! !

రామ — (కుమిలిపోయి) శ్రీరామచంద్రా ! ఇదేంపని !

మోహ — ఆ సొమ్ము చాలా అవసరంగా కావలిసొచ్చింది. ఏం చేస్తున్నానో తెలిసిందికాదు.

రామ — ఇలాటి దురుద్దేశం నీబుర్రలో ఎలాప్రవేశించింది నాయనా అసలు.

మోహ — నాకే తెలీదం లేదు. ఒక్కనిమిషం పిచ్చెక్కి-పోయింది.

రాఘ — చాలా దీర్ఘమైన నిమిషం ! నాలుగు రోజులయినా వుండిపోయింది. ఏం ?

మోహ — చేసిన చాలాసేపటిదాకా ఏం జరిగిందో తెలియనే లేదు. ప్రమాణం చేస్తున్నాను. తరవాత నేరం ఒప్పేసు కోడానికి ధైర్యం చాలిందికాదు. సొమ్ము తిరిగి తప్పకుండా

ఇచ్చేస్తాను. నిజంగా ఇచ్చేస్తా. క్షమించాలి. (అని రాఘవయ్య గారి కాళ్లు పట్టుకుంటారు)

రాఘ — (కాళ్లు వెనక్కి తీసుకుంటూ) గదిలోకి పో....

[మోహనరావు వెళ్లిపోతాడు]

రాఘ — ఎంతనేరం చెయ్యాలో, అంతా చేశాడు.

రామ — ఇంత మోసం చెయ్యడం! అందులో ఇక్కడ!!

రాజా — ఏం చేద్దాం?

రాఘ — ఆలోచనెందుకు? కేసు పెట్టడమే!

రాజా — మొదటితప్పు.

రాఘ — (నమ్మనట్టు తల ఆడిస్తూ) నాకు నమ్మకం లేదు. ఇంత నేర్పుగా గ్రంథం జరపగలడూ?

రామ — ఏదో దురాశ పుట్టింది. అనుమానంలేదు.

రాఘ — దుర్బుద్ధి లుంటేనే దురాశలు పుట్టుకొస్తాయి!

రామ — అవు....నూ. అప్పుడప్పు. ఈదేహం బహు చెడ్డది. మనచేత ఎంతగడ్డయినా తినిపిస్తుందికదా....జగద్రక్షకా! పొద్దున్న అతన్ని చూడ్డానికి ఒకావిడ ఇక్కడికి వొచ్చిందిలెండి!

రాజా — నే లోపలికి వొస్తూంటే ఇక్కడుంది. పెళ్లామా?

రామ — ఊహూ....బంధుత్వ మేమీ వున్నట్టులేదు....శాపతం చేస్తున్న మనిషే....

రాఘ — అరితేరిన చెయ్యన్న మాట.

రాజా — ఈమాటుకి క్షమించి వొదిలేస్తే మంచి దనుకుంటా. తప్పిచ్చేస్తానంటున్నాడుగా! బెదిరించి వొదిలితే చాలు.

రాఘు — నేరం మాట ఎలా వున్నా. చేసిన కుత్రిమాలోచనకి మాత్రం క్షమించకూడదు. ఒకవేళ పట్టుబడితే సుబ్బారావుమీద తోసుకుపోతుందికదా అని ఎత్తువేశాడు. చెక్కుబుక్కు మంగళ వారందాకా నీ జేబులోనే వుండిపోయిం దన్న సంగతి అతను గుర్తించనేలేదు.

రామ — మంచివాడే మరి! ఎన్నోరోజులనుంచీ ఎత్తురేస్తున్నా డవడానికి సావకాశం లేదు. అతను అపుకోలేని కోరిక ఏదో అతన్ని లొంగదీసేసి వుంటుంది.

రాఘు — మంచి బుద్ధీ, అలవాటులూ వుంటే ఇలా నిమిషంలో ఎవరూ లొంగిపోరు. చుట్టుపక్కల డబ్బుంటే ఊరుకునేమనిషిలా కనిపించడం లేదు. అసలు అతని కళ్లలోనే తెలుస్తోంది అంతా!

రాజా — (కొంచెం విసుగుతో) అది మనం ఇదివరకు కని పెట్టినట్టు లేదే?

రాఘు — ఇలాటి వాళ్లని లక్షమందిని చూశాను. దయదలిస్తే లాభం లేదు. తప్పు చెయ్యడానికి వీల్లేకుండా కట్టుదిట్టం చెయ్యాలి. అంతే....

రాజా — అయితే, జైలే?

రాఘు — (సంకోచిస్తూ) వూరుకోడం ఎలానో తెలీకుండావుంది. మన ఆఫీసులో వుంచుకోడానికి వీల్లేదు నమ్మకం లేకపోతే.

రామ — అవుననును....

రాఘ — అతని సంగతి తెలియనివాళ్ళదగ్గిరకి పంపించడం మరీ అసందర్భం. మనం సంఘక్షేమాన్ని గురించి ఆలోచించాలి.

రాజా — కాని, "పీడు దొంగ" అని ఇలా వాతపెట్టెయ్యాడమేనా ? మొహంమీద ?

రాఘ — మిగిలినవన్నీ సరిగావుంటే ఈమాటుకి ఆలోచిద్దును. అన్నీ దుర్గుణాలే !

రామ — అదికాదు నే అన్నది. అతన్ని కలతపెట్టేసిన సంగతులు....

రాఘ — అదే, అది. తన యజమానులని మోసంచేసి ధనం అపహరించడమేకాకుండా, నేరాన్ని మరో నిర్దోషిమీదికి తొయ్యడానికి ప్రయత్నంచేశాడు. మరి, ఇలాటి పరిస్థితుల్లో కేసుపెట్టకపోతే, ఎప్పుడు పెట్టాలో తెలీకుండావుంది.

రామ — అతని ముందుగతి మరి !

రాఘ — నీ వుద్దేశంలో, అసలు ఎప్పుడూ, ఎవరూ కేసుపెట్టకూడదన్నమాట !

రాజా — ఆ మాటతలుచుకుంటే నాకు బాధగావుంది !

రాఘ — వొత్తి బాతాఖానీలోకి దిగుతోంది.

[ అని లేచి ఎన గుమ్మంపైపు వెళ్ళబోతూవుంటే ]

రాజా — నువ్వే అతని పరిస్థితుల్లో వున్నావనుకో నాన్నా....

రాఘ — చాలా అనుకోమంటున్నావే ?

రాజా — సొమ్ము అతనికి ఎంత అవసరమొచ్చిందో మనం చెప్పలేం !....

రాఘ — (గుమ్మందగ్గిర ఆగి) నా మాట నమ్మి ! చేసేవాడు అవసరమున్నా చేస్తాడు, లేకపోయినా చేస్తాడు...చెయ్యనివాడు, లోకం తల్లక్రిందులయినా చెయ్యడు !

రాజా — మళ్లీ ఇంకెప్పుడూ ఇలాటిపని చెయ్యనని వాగ్దానం చేస్తున్నాడుగా ...

రామ — నేను, ఒకవేళ, అతనితో మాట్లాడుతాననుకోండి, అతన్ని అనవసరంగా బాధపెట్టావని కాదుగా మన ఉద్దేశ మయినా ?

రాఘ — ఇంత చాలు....మనసు నిశ్చయించేసుకున్నా (అని గదిలోకి వెళిపోతాడు.)

రామ — మీ నాన్నని మనం ఏమీ అనుకోకూడదు. మంచి చెడ్డలు బాగా అనుభవించి ఉన్న మనిషి. కాని...ఆయనమాటకి వ్యతిరేకంగా మనం సలహా చెప్పకూడదు !

రాజా — ఏడిసినట్టుంది. నువ్వూ నాలాగే అనుకుంటున్నావు. నాకు తెలుసు. నన్ను సమర్థించుకు రాకూడదూ ?

రామ — నే నేమనుకుంటున్నానో నాకు తెలీకుండావుంది.

రాజా — చేసినదానికి తరవాత విచారిస్తాం సుమా....

రామ — అతనికి చేస్తున్నప్పుడు తెలీదు కాబోలు.

రాజా — (అతి కోపంతో) ఓహోహో....ఏమి దయా దాక్షిణ్యాలండీ....

రామ — ఇదిగో చూడబ్బాయి. ప్రతిదాన్లోనూ సబవు ఆలోచించాలి.

[ పోలీసు ఇన్‌స్పెక్టరు ప్రవేశిస్తారు ]

పో. ఇ — ప్లీడరుగా రున్నారా ?

రాజా — (కోపంతో) ఉన్నారు. మీ రొచ్చారని చెబుతాను.... (అని లోపలికి వెళిపోతాడు)

రాఘ — (పైకొస్తూ) నాకూ విచారంగానే వుంది. పిల్లైతే వూరుకుందు ననుకో. కాని అంతరాత్మ ఏమీ ఒప్పుకోడం లేదు. ధర్మనిర్వహణంలో వెనకా ముందూ ఆలోచించకూడదు. మోహన రావు ! ఒక్కమాటు యిలా రా !

[ మోహనరావు పైకి రాగానే రాఘవయ్య సంజ్ఞచేస్తాడు. ఇనస్పెక్టరు సంకెళ్లు పైకి తీస్తాడు. ]

మోహ — (వెనక్కి తప్పించుకుంటూ) వొద్దొద్దు.

పో. ఇ — మంచివాడివికాదూ ! రద్దూ ! !

రాఘ — ఫోర్జరీ చేస్తున్నాడని ఫిర్యాదుచేస్తున్నాను.

మోహ — ఈ ఒక్కరోజుకీ వొదిలిపెట్టండి. ఇంకోమనిషి వుంది. నామీద ఆధారపడి. ఆవ్యక్తికోసమే ఈనేరం చేస్త. ఒక్కరోజు....

[రాఘవయ్య లాభంలేదని చెయ్యి ఊపుతాడు దానితో మోహనరావు లొంగిపోతాడు.]

రామ — (బొంగురు గొంతుకతో) శంకరా ! దయానిధే.... ఏం గొడవ తెచ్చిపెట్టావయ్యా !

[ అంతా నిశ్శబ్దం. తేలుకుమాటుతో మోహం ఉడుకుతుంటూ కుర్చీలో కూలపడిపోతాడు ]

[తెర]

## రెండో అంకం

[కోర్టు. జడ్జీ, జడ్జీ వెనకాల అయిదుగురు జూరీలు. కోర్టు గుమస్తా. ఫిర్యాదు తరఫు ప్లీడరుగారు. ముద్దాయి తరఫు ప్లీడరుగారు ఎదురెదురుగా కూచునివుంటారు. ఫిర్యాది తరఫు ప్లీడరు తన వాదం అప్పుడే ముగించేసి కూచోబోతున్నారు ]

ఫి. ప్లీ — కోర్టువారు చిత్తగించాలి ఇదీ ప్రాసిక్యూషన్ కేసు (అని కూచుంటాడు.)

ము ప్లీ — (లేచి, జడ్జీగారికి తలొంచి దండం పెట్టి) కోర్టువారూ, జూరీ మెంబర్లూ చిత్తగించాలి. నేను ముద్దాయి చెక్కు దిద్దనే లేదని వాదించను. కాని అతను ఆ పనిచేసినప్పటి మానసికస్థితిని తెలియజేయడానికి మీయెదుట సాక్ష్యం పెట్టి, అతను నిజంగా తెలిసే ఈపని చేశాడని నిర్ధారణకి రావడానికి మీకు అవకాశం లేదని, దుఃఖాతిశయంచేత, మతి చెడినప్పుడు, అంటే తాత్కాలికంగా మనశ్చాంచల్యం కలిగినప్పుడే ఈపని చేశాడనీ నిరూపిస్తాను. ముద్దాయి తన చేష్టలకి తాను కర్తకాడని మీకే నిస్సందేహంగా బోధపడుతుంది. రామయ్యగారూ....

[ 'రామయ్యగారూ' అని కోర్టుబంట్రోతు పేర. రామయ్య బోనులోకి ఎక్కి 'నిజమే చెబుతా' నని ప్రమాణం చేస్తాడు]

ము. ప్లీ — పేరు?

రామ — రామయ్య.

ము. ప్లీ — మీరు రాఘవయ్యగారి ఆఫీసులో హెడ్డు గుమస్తా.

రామ -- అవును.

ము. ప్లీ -- ముద్దాయి ఎంతకాలంనుంచీ మీ ఆఫీసులో వున్నాడు?

రామ -- రెండు సంవత్సరాలు. కాదుకాను, (అని వేళ్లు లెక్కపెట్టుకుంటూ) రెండు సంవత్సరాలకీ పదిహేడు రోజులు తక్కువ!

ము. ప్లీ -- అన్ని రోజులూ మీరు అతన్ని కనిపెట్టి చూస్తూ వుండేవారు?

రామ -- ఆ, ఆదివారాలూ సెలవురోజుల్లోనూ తప్ప.

ము. ప్లీ -- బాగా చెప్పారు. అతని ప్రవర్తనని గురించి మీ అభిప్రాయమేమిటో చెప్పండి, చూద్దాం.

రామ -- మంచివాడు. పెద్ద మనిషి.... (పరమ రహస్యం చెబుతున్నట్టు, కొంచెం ముందుకివొంగి) అల్లరి చిల్లర పోకళ్లు ఏమీ కనిపించలేదు నాకెప్పుడూను. తప్పుపట్టడానికి ఎన్నడూ అవకాశం దొరకలేదు. ఇలాటిపని చేశాడంటే నాకూ చాలా ఆశ్చర్యంగానే వుంది!

ము. ప్లీ -- అతను విశ్వాసపాత్రుడు కాదని మీకెప్పుడయినా తట్టిందా?

రామ -- ఊహుం, మా ఆఫీసులో అనుమానాస్పదులా? కుదరదే?

ము. ప్లీ -- (జూరీవైపు తిరిగి) మీరు ఈమాటలని బాగా చిత్తగించి జ్ఞాపకం ఉంచుకోవాలి.

రామ -- విశ్వాసం లేనిదే ఎక్కడా పనిచెయ్యలేమని అందరికీ తెలిసినదే.

ము. ప్లీ -- అతను మంచివాడే నంటారా, అనరా ?

రామ -- ఎందుకు అననూ ? మేం అందరమూ చాలా కులాసాగా వుండేవాళ్ళం, ఇది జరిగినదాకా. నాకు మాచెట్టి చెప్పాలనిగ లిందంటే నమ్మండి !

ము. ప్లీ -- ఈనేరం జరిగిందే, ఏదో తారీఖు, ఆరోజు సమయం. ముద్దాయి ప్రవర్తనలో ఏమైనా విశేషం కనిపించిందా మీకు !

రామ -- అప్పుడు....అతని మనస్సు మనస్సులో లేదను కున్నట్టు నాకు జ్ఞాపకం !

జడ్జీ -- అనగా దతనికి పిచ్చి ఎక్కిందనా మీ భావన !

రామ — కాదండి. అతని మనసు మనస్సులో లేదు.

జడ్జీ -- అంటే ? కొంచెం తెలిసేట్టు చెప్పాలి.

రామ -- నా ఉద్దేశం (జడ్జీకేసిచూస్తూ) చాలా పరధ్యానంగా కనిపించాడు. నే నన్నముక్కకి అర్థం జూరీకి తెలుస్తుందనుకోండి !

ము. ప్లీ -- మీ కెందుకా అభిప్రాయం కలిగిందో చెబుతారా ?

రామ -- ఓ. నా టిఫిను హోటలునించి కోర్టుకే తెప్పించుకుంటా ! హోటలు కెళ్ళడమంటే గొడవ. పూరీ, బంగాళా దుంప కూర నా మామూలు. ఆనాడు రాజారావు చెక్కు రాయిస్తూవుంటే, టిఫి నొచ్చింది. మరి నాకు టిఫిను వేడిగావుండగానే తినెయ్యటం ఇష్టం ! అంచేత చెక్కు సుబ్బారావుచేతికిచ్చి, సొమ్ము వేసుకు

రమ్మన్నా. మోహనరావు వూరికే అటూ యిటూ పచారుచేస్తూ ఉంటే చూసి "ఏమిటోయి, కాలుగాలిన పిల్లిలా ఇలా తిరుగుతున్నావు ?" అన్నాను.

ము. ప్లీ -- చెప్పినజవాబు జ్ఞాపకముందీ ?

రామ -- "పిల్లిజన్మ ఎత్తినా బాగుండి పోనంది రామయ్యగారూ" అన్నాడు. చాలా గమ్మత్తుగా కనిపించింది.

ము. ప్లీ -- మరే విషయమైనా గమ్మత్తుగా కనిపించిందా ?

రామ -- ఆ,

ము. ప్లీ -- అదేమిటి ?

రామ -- చొక్కాకి గుండీలు తిన్నగా పెట్టుకో లేదు. మనుష్యులు నీటుగావుండడం నా కిష్టం. "గుండీలు పెట్టుకో లేదోయి" అన్నాను.

ము. ప్లీ -- జవాబేం చెప్పాడూ మీకు !

రామ -- జవాబేమీ చెప్పందే ? గుడ్లప్పగించేసి, నాకే సలాం తేరిపారజూశాడు. పెద్దమనిషి తరహాగా లేదు.

జడ్జీ -- తేరిపారజూశాడూ ? అందరూ చేసే పనేగా అది ?

రామ -- అవుననుకోండి. కాని అతని చూపులోవుంది. విప్పి చెప్పలేను. గమ్మత్తుగా వుంది.

ము. ప్లీ -- ఇదివరకెప్పుడైనా అతనిలో అలాటి చూపు కనిపెట్టారూ ?

రామ — ఊహూ. అలాటిదేదైనా కనిపిస్తే మా యజమానితో మాట్లాడుదును. మాప్లీడరుగారి దగ్గిర అవకతవకలు పనికిరావు!

జడ్జి — మరి ఆనాడు మాట్లాడారా ప్లీడరు గారితో?

రామ — లేదండి. పూర్తిగా దాఖలావుంటేగాని వాళ్ళని బాధపెట్టడ మెందుకనుకున్నాను. ఇంకోమాటు అలా కనిపిస్తే, తప్పకుండా మాట్లాడుదును.

ము. ప్లీ — ఆ చూపు మీ హృదయంలో గాఢంగా నాటుకు పోయింది, ఏం?

రామ — అవును. మా రెండో గుమాస్తా సుదర్శనరావుంటే, అతనూ ఆ మాటే చెప్పను.

ము. ప్లీ — అవునవును. అత నిప్పుడు ఇక్కడ లేకపోవడం అందరికీ చిక్కుగానే వుంది. ఫోర్జరీ పట్టుబడిన రోజు ఉదయం సంగతులు చెప్పగలరా?

రామ — (చెవిదగ్గిర చెయ్యిపెట్టుకుని) నాకు.... కొంచెం చెవుడు!

ము. ప్లీ — ఆ రోజు పొద్దున్న—ఫోర్జరీ పట్టుబడకపూర్వం, మీ కేదైనా కొత్తగా కనిపించిందా?

రామ — ఆ. ఒకస్త్రీ

జడ్జి — నేరానికీ, దీనికీ ఏమిటి సంబంధం?

ము. ప్లీ — నేను ముద్దాయి ఏ మానసిక స్థితిలో నేరం చేశాడో నిరూపించడానికి ప్రయత్నం చేస్తున్నాను.

జడ్జీ -- ఆ సంగతి మాకూ అర్థమయింది. కాని నేరం జరిగిన చాలా రోజుల తరవాత విషయం ఇది :

ము. ప్లీ -- కాని నా వాదాన్ని బలపరుస్తుంది.

జడ్జీ -- సరే. చూద్దాం.

ము. ప్లీ -- చూడండి, రామయ్యగారూ! ఒక "స్త్రీ" అన్నారు. ఆవిడ ఆఫీసులో కొచ్చిందంటారా ఏమిటి ?

రామ -- ఆ!

ము. ప్లీ -- ఎందుకూ ?

రామ -- మోహనరావుకోసం. అప్పుడు అతను పెదక్కడ.

ము. ప్లీ -- మీరు చూశారూ, ఆవిడని ?

రామ -- ఓ.

ము. ప్లీ -- ఒంటరిగానే వొచ్చిందా ?

రామ -- నన్ను గొప్ప చిక్కులో పెట్టేశారు. కోర్టువారితో నాకు ప్రత్యక్షంగా తెలిసిన విషయాలే మనవిచేసుకోవాలిగాని, విన్నకబుర్లు చెప్పకూడదుగా ! మా నౌకరు నాతోచెప్పిన సంగతులు ఇక్కడ చెప్పకూడదు.

ము. ప్లీ -- అవునవును. సరేకాని, ఇంతకీ మిమ్మల్ని అడగ దలచింది ఏమిటంటే, మోహనరావుని చూడ్డానికి వొచ్చిందన్నారే ; ఆనాడు మీకు బాగా జ్ఞాపకముండిపోయిన మాట ఏమైనా ఉందా?

రామ -- ఇంకా కొంచెం విప్పి....

ము. ప్లీ -- అనలేదా ?

రామ — అంది. కాని నే చెప్పవలసిన సమాధానం మీరే సూచించడం నాకేం నచ్చలేదు.

ము. ప్లీ -- (కొంచెం విసుగుతో) జూరీతో అదేమిటో చెబాదురూ ?

రామ -- మోహనరావుని చూడనిస్తే, తనప్రాణం రక్షిస్తారని అంది.

ము. ప్లీ — ఆ మనిషి అంతమాట అందంటారు !

రామ -- (తలూపుతూ) ఊఁ. ఇంతమాత్రానికే ప్రాణం రక్షించడ మేమిటని నే నప్పుడే ఆశ్చర్యపడ్డాను !

ము. ప్లీ -- (విసుక్కుంటూ) సరేనండీ. మోహనరావు, ఈవిడ వుండగా లోపలకొచ్చాడా ? (రామయ్య తల ఊపుతాడు) చూసింది. వెళ్లిపోయింది.

రామ — వెళ్లడం నేచూడలేదు. కనక ఆవిషయం నేను చెప్పలేను !

ము. ప్లీ — అయితే, ఇంకా అక్కడే వుందామరి !

రామ -- (చిరునవ్వుతో) అబ్బే, ఎందు కుందీ ! లేదు.

[ ము. ప్లీ. కూచుంటాడు. వాది తరఫు ప్లీడరు లేచి, జడ్జీగారికి వొంగి దండం పెడతాడు ]

వా. ప్లీ — చూడండి రామయ్యగారూ ! నేరం చేసిననాటి ఉదయం ముద్దాయి మనసు మనసులో లేదన్నారు. అంటే ఏమిటని మీ ఉద్దేశం ?

రామ — బాగా అర్థంచేసుకోవాలి మీరు. యజమాని కనిపించకపోతే పెంపుడు కుక్కపిల్ల ఎలావుంటుందో ఎప్పుడైనా కనిపెట్టారా మీరు? ఆరోజున అతనుకూడా కళ్లుఅలా దొర్లించాడు.

వా. ప్లీ — సమయానికి జ్ఞాపకంచేశారు. అతని కళ్ళసంగతే అడుగుదామనుకుంటున్నా. గమ్మత్తుగా ఉన్నాయన్నారు. అంటే మేము ఏమర్థం చేసుకోవాలి? కొత్తగా వున్నాయనా?

రామ — అవును. గమ్మత్తు ...

వా. ప్లీ — బాగానే వుందండీ: మీకు గమ్మత్తుగా తోచినది నాకుగాని, జూరీకిగాని గమ్మత్తుగా కనిపించకపోవచ్చును. మీకు ఆ కళ్లలో కనిపించినది ఏమిటి? భయమా? కోపమా? విచారమా?

రామ — నన్ను మా కష్టంలో పెడుతున్నారండీ. నేను ఓ మాట చెప్పాను. అదికాదు, "ఇంకో మాట" చెప్పమంటారు.

వా. ప్లీ — (బల్లగుద్దుతూ) గమ్మత్తు అంటే వెఱ్ఱి అనా మీ ఉద్దేశం?

రామ — అబ్బే. వెఱ్ఱెందుకవుతుంది! గమ్మత్తు........

వా. ప్లీ — సరే. చొక్కాకి గుండీలు పెట్టుకోలేదన్నారు. ఆ రోజున ఉక్కగా వుందా?

రామ — ఉక్కగానే వుందనుకుంటా!

వా. ప్లీ — మీరు చెప్పిన తరవాత గుండీలు పెట్టుకున్నాడా?

రామ — పెట్టుకున్నాడనుకుంటా!

వా. ప్లీ — ఇదే కాబోలు మతి స్థిరంలేకపోవడం! (అని ఘటా తెగరేసి ఠీవిగా కూచుంటాడు)

[ రామయ్య జవాబు చెప్పడానికి ప్రయత్నిస్తాడు కాని, తెల్లబోయి మాటరాదు ]

ము. ప్లీ — (లేచి) అదివరకెప్పుడైనా అత నిలా చింపిరిగా వుండడం మీరు చూశారా ?

రామ — ఎప్పుడూ లేదు. చాలా నిదానమైనవాడు. పరిశుభ్రంగా వుండేవాడు.

ము. ప్లీ — సరే, మీరు వెళ్ళవొచ్చును.

[ రామయ్య బోను దిగిపోతాడు. తరవాత సాక్షి సుందరమ్మ బోను ఎక్కుతుంది ప్రమాణం అయిన తరవాత. ]

ము. ప్లీ — పేరు ?

సుం — సుందరమ్మ.

ము. ప్లీ — వయస్సు?

సుంద — ఇరవై ఆరు.

ము. ప్లీ — నీకు పెళ్ళయింది. కాపరం చేస్తున్నావు. సం కొంచెం గట్టిగా చెప్పాలి.

సుంద — రెండు మూడు నెలలనించీ లేదు.

ము. ప్లీ — ఏ మన్నా సంతానమా !

సుంద — ఆ. ఇద్దరు.

ము. ప్లీ — నీ దగ్గిరే వున్నారా ?

సుంద — ఆ.

ము. ప్లీ — ముద్దాయిని ఎరుగుదువా ?

సుంద — ఆ.

ము. ప్లీ — నీకూ అతనికీ ఏమిటి సంబంధం ?

సుంద — స్నేహితులం.

జడ్జి — స్నేహితులా ? (అని గద్దిస్తాడు)

సుంద — నేనంటే అతనికి చాలాయిష్టం.

జడ్జి — అవునూ....కాని —

సుంద — (తలఊపుతూ) లేదండి .... ఇంకా అలాంటి దేమీలేదు.

జడ్జి — ఇంకాలేదూ ? .... (ఒక్కమాటు సుందరమ్మకేసి తీక్షణంగాచూసి) సరే...

ము. ప్లీ - భర్తవృత్తి ?

సుంద — వ్యాపారం.

ము. ప్లీ — సుఖంగా కాపరంచేసేవారా ?

సుంద — దాన్నిగురించి మాట్లాడకుండావుంటేనే మంచిది.

ము. ప్లీ — నిన్నేం బాధపెట్టేవాడా ?

సుంద — (తల ఊపుతుంది)

ము. ప్లీ — ఏవిధంగా....

సుంద — ఎన్నివిధాల బాధపెట్టాలో, అన్నివిధాలానూ....

జడ్జి — ఈ ప్రశ్నలు ఇంక ఆపెయ్యాలనుకుంటా !

సుంద — (మోహనరావు నుద్దేశించి) నన్ను ఈ నరకం లోంచి తప్పిస్తానన్నా రాయన. రంగూను వెళ్ళిపోడానికి అంతా సిద్ధంచేసుకున్నాం.

ము. ప్లీ — అవునవును. కాని ప్రయాణం ఎందుకాగిపోయింది?

సుంద — అతన్ని పట్టుకున్నప్పుడు నేను అతని దగ్గరే వున్నా....నా గుండెపగిలిపోయింది.

ము. ప్లీ — నీ కతను ఏనేరంచేశాడో వెంటనే తెలుసు నన్నమాట!

సుంద — తరవాత లోపలకివెళ్ళి రామయ్యగారిని కనుక్కున్నా. సంగతంతా వారు చెప్పారు.

ము. ప్లీ — జూలై ఏడోతారీకు, అంటే, శుక్రవారంనాటి పొద్దుటి సంగతు లేమన్నా జ్ఞాపక మున్నాయా?

సుంద — ఆ.

ము. ప్లీ — ఎందుకు జ్ఞాపక ముండవలసొచ్చింది?

సుంద — ఆరోజున మాఆయన, నాగొంతుక పిసికి, నాప్రాణం తియ్యడానికి ప్రయత్నంచేశాడు.

జడ్జీ — (నమ్మనట్టు) గొంతుక పిసికి చంపబోయాడూ?

సుంద — అవును.

ము. ప్లీ — వొట్టి చేతులతోనేనా?

సుంద -- అవును. బయటపడేసరికి సహంప్రాణం పోయింది. తిన్నగా నా స్నేహితుడి యింటికే వెళ్ళాను. అప్పుడు ఎనిమిది గంటలయింది.

జడ్జీ — పొద్దున్నా ఇది జరుగుత! తాగి చేసిన పని కాదన్న మాట యిది!

సుంద -- తాగవలసిన అవసరమే లేదండి.

ము. ప్లీ -- నువ్వప్పుడు ఏస్థితిలో వున్నావో కొంచెం చెప్పు.

సుంద -- స్థితి చాలా అసహ్యంగా వుంది. చీర సహం చినిగి పోయింది. ఊపిరి తిన్నగా ఆడ్డంలేదు.

ము. ప్లీ — నీ స్నేహితుడితో జరిగిన సంగతంతా చెప్పావా?

సుంద -- ఆ. ఎందుకు చెప్పానా అనిపిస్తోం దిప్పుడు.

ము. ప్లీ -- ఏం? అతన్ని కలతపెట్టేసిందేం, ఈసంగతి.

సుంద — ఉపద్రంగా.

ము. ప్లీ. -- నీతో ఎప్పుడైనా ఆ చెక్కుని గురించి మాట్లాడాడా?

సుంద -- ఊహుం.

ము. ప్లీ -- నీ కెప్పుడైనా దబ్బిచ్చాడా?

సుంద — ఆ.

ము. ప్లీ — ఎప్పుడు?

సుంద — శనివారంనాడు.

ము. ప్లీ — ఎనిమిదో తారీకునా?

సుంద — నాకూ పిల్లలకీ కావలసిన సామానులు కొని, ప్రయాణానికి తయారుకావడానికి.

ము. ప్లీ — నీ కప్పుడు ఆశ్చర్యమెయ్యలేదూ ?

సుంద — ఎందుకు ?

ము. ప్లీ — నీ కివ్వడాని కతనిదగ్గిర డబ్బుండడం !

సుంద — కొంచెం. నాభర్త చంపడానికి ప్రయత్నించిన నాటి పొద్దున్న నన్ను రక్షించడానికి సొమ్ము లేకపోయిందని ఏడిచాడు. తరవాత ఏదో బాపతుసొమ్ము ముట్టిందని చెప్పాడు.

ము. ప్లీ — నువ్వు ముద్దాయిని ఆఖరుమాటు ఎప్పుడు చూశావు ?

సుంద — అతన్ని పట్టుకున్నరోజున. ఆ వేళే మేము బయలు దేరవలసిన రోజు.

ము. ప్లీ — ఈ లోపుగా ఎప్పుడైనా కలుసుకుంటూ వొచ్చావా ?

సుంద — (తల ఊపుతుంది.)

ము. ప్లీ — ఎలా వున్నట్టు కనిపించాడు ?

సుంద — మాట చాలా తగ్గించేశాడు. ఒక్కొక్కప్పుడు ఆసలు మాట్లాడనే లేకపోయేవాడు.

ము. ప్లీ — అలవాటు లేని పని ఏదో చేసినట్టు.

సుంద — అవును.

ము. ప్లీ — అయినా, సంతోషంగా వున్నాడా, విచారంగా వున్నాడా ?

సుంద — కొంచెం భయపడుతున్నట్టు. ఏదో భీతి అతన్ని ఆవరించినట్టు కనిపించింది.

ము ప్లీ — (సందేహిస్తూ) ముద్దాయి అంటే నీకు చాలా యిష్టమా ?

సుంద — (దృఢంగా) ఆ.

ము. ప్లీ — నువ్వంటే అతనికి కూడా చాలా యిష్టమేనా ?

సుంద — ఆ.

ము. ప్లీ — నీ కష్టాలు అతని మనసుని చాలా కలత పెట్టేవా యంటావా ? ఒక్కొక్కప్పుడు అతను చేస్తున్నపనికి తెలుసుకో లేనంత దుఃఖాన్ని కలిగిస్తా యంటావా ?

సుంద — తప్పకుండా !

ము. ప్లీ — మతిచెడిపోడానికి కూడా అవకాశ ముందంటావు.

సుంద — ఆ.

ము. ప్లీ — శుక్రవారం ఉదయం నీ సంగతి విన్నప్పుడు గాభరాపడి పోయాడా ?

సుంద — చాలా ఆవేదన పడిపోయాడు. ఆ స్థితిలో అతన్ని వొంటరిగా వదలి వెళ్ళడానికి మనసు ఒప్పనేలేదు.

ము. ప్లీ — అతనంటే ఇంతా యిష్టమేనా ?

సుంద — నాకోసమే కాదూ, తన జీవితమంతా పాడుచేసు కున్నది !

[ము. ప్లీడరు చూస్తుంటాడు. విద్యాధికారపుప్లీడరు లేచి అడ్డుపవాళ్ళు ప్రారంభిస్తాడు]

వా. ప్లీ — నువ్వు ఏదో తారీకున అతన్ని వొదిలి వెళ్ళేవరకే. అతనికి పిచ్చి ఎక్కిందనవు కదా !

సుంద — ఊహూం.

వా. ప్లీ — సరే. నేనింక అడగవలసిన ప్రశ్నలేమీలేవు. (అని జడ్జీగారికి దండంపెట్టి కూచుంటాడు)

సుంద — (జూరీవైపు తిరిగి) అతనికోసం నేనైనా ఇంతపని చేద్దును. తప్పకుండా చేద్దును.

జడ్జీ (బల్లగుద్దుతూ) టట్. ఆవ్. నీ దాంపత్యం చాలా సుఖప్రదంగా వుండేదన్నావు. తప్పు ఉభయత్రా కూడా వుందనుకుంటాను !

సుంద — అన్ని ప్రతిమాటకీ " చిత్తం, మహాప్రభూ " అనక పోడమే నాతప్పు.

జడ్జీ — అతన్ని ప్రతిమాటకి ఎదిరించేదానివి కాబోలు.

సుంద — దెబ్బలాట రాకుండా, మనసు కనిపెట్టి నడవడానికే ప్రయత్నం చేసేదాన్ని.

జడ్జీ — ఈముద్దాయిని కలుసుకున్నదాకానా ?

సుంద — కానేకాదు. ఆతరవాతకూడా !

జడ్జీ — నువ్వు ఈ ముద్దాయిని ప్రేమించడం ఏదో మహాఘనకార్యంచేసినట్టు భావిస్తున్నావని అనిపించిందిలే. అంచేత అడిగాను.

సుందర — (సందేహిస్తూ) అవును. నాజీవితంలో కొంచెమైనా ఆనందాన్ని యిచ్చింది అదే. ఇహ నాకు మిగిలినదీ అదే....

జడ్జీ — (గుడ్లెఱ్ఱజేసిచూస్తూ) సరేలే, వెళ్ళు.

[బోనుదిగుతుంది సుందరమ్మ. తరవాత మోహనరావు బోను ఎక్కుతాడు]
[ప్రమాణం అయిన తరువాత]

ము. ప్లీ — పేరు ?

మోహ — మోహనరావు.

ము. ప్లీ — వయసు ?

మోహ — ఇరవై ఆరు.

ము. ప్లీ — పెళ్ళికాలేదు.

మోహ — (లేదని తలఊపుతాడు)

ము. ప్లీ — సుందరమ్మని ఎంతకాలంనుంచి ఎరుగుదువు ?

మోహ — ఆరునెలలు.

ము. ప్లీ — మీ సంబంధాన్నిగురించి ఆవిడచెప్పినది నిజమేనా ?

మోహ — ఆ.

ము. ప్లీ — నువ్వావిడంటే ప్రాణమిస్తావు ! ఏం ?

మోహ — అవును.

జడ్జీ — కాపరంచేస్తున్న స్త్రీ అని తెలిసికూడా ?

మోహ — నామనసు మళ్ళించుకోడానికి సాధ్యం కాకపోయింది

జడ్జీ — సాధ్యంకాకపోయిందీ ?

న్యాయం

మోహ – ఆవిడమీదికి మనసుపోకుండా కట్టిపెట్టడానికి నాకు శక్తిఉన్నట్లు తోచలేదు.

[ జడ్జీగారు నోరు చప్పరిస్తారు ]

ము. ప్లీ – మీయిద్దరికీ ప్రథమంలో పరిచయం ఎలాగయింది?

మోహ – మా అక్కయ్యద్వారా ?

ము. ప్లీ – ఈఆవిడ కుటుంబం సంగతి తెలుసా ? భర్తతో సౌఖ్యంగా కాపరం చేస్తోందేమో ?

మోహ – అసలు ఎప్పుడూవున్న గొడవే. అది నరకం।

ము. ప్లీ – భర్తని ఎరుగుదువా ?

మోహ – ఆవిడద్వారానే. పశువు।

జడ్జీ – కోర్టువారి యెదుటలేని ఒకవ్యక్తిని నోటికొచ్చినట్లు తిట్టడానికొప్పుకోము.

ము. ప్లీ – (జడ్జీగారినుద్దేశించి) క్షమించాలి. (మో. తో) నువ్వు ఈచెక్కుమార్చినట్టు ఒప్పుకుంటావా ?

మోహ – (నిరుత్తరుడై తలవొంచుకుంటాడు)

ము. ప్లీ – జూలై ఏడోతారీకు ఉదయం జరిగిన సంగతులు జ్ఞాపకం చేసుకు చెప్పు.

మోహ – ఆవిడవొచ్చేసరికి భోజనందగ్గిర కూచున్నా. ఊపిరి తిన్నగా తియ్యలేక ఆయాసపడుతోంది. చీర చిరిగిపోయింది. కంఠంమీద ఆతనివేళ్ళ ఆనవాళ్ళుకూడా కనిపించాయి. చెయ్యి

కొట్టుకుపోయింది. కళ్ళు నిప్పుకణాల్లా ఎఱ్ఱబడ్డాయి. జరిగిన సంగతి చెప్పినప్పుడు కోపం ఆపుకోలేకపోయాను. నాకే చాలా భయమేసింది. (రీవితో అకస్మాత్తుగా) రక్తంలో వెచ్చదనమున్నవా రెవరూ సహించలేరు. నాలాగే మీరూ ప్రేమిస్తే, ఆస్థితిలో మీకూ నాకు కలిగిన భావాలే కలిగుండును. నాకుతెలుసు.

ము. ప్లీ – (ధోరణి తప్పిద్దామన్నట్టు) సరే. సరే. తరవాత ?

మోహ – నేను ఆఫీసుకివెళ్ళడంకోసం ఆవిడ నన్ను విడిచి వెళ్ళినతరువాత, కోపోద్రేకం పట్టలేక ఏఘాతుకకృత్యం చేస్తానో నన్న భయంచేత మనస్తిమితం లేకపోయింది. పైగా యింటి దగ్గిర మొగుడు మళ్ళీ ఏమిబాధలుపెడుతున్నాడో నన్న ఆందోళనకూడా నన్ను పీకేసింది. నేను ఏంచెయ్యాలి, ఏమిచెయ్యగలను అన్న ఆలోచనలతో పనిముట్టుకోలేకపోయాను. అయిదు నిమిషాలు ఒకచోట కూచోలేకపోయాను. సుబ్బారావు, మార్చుకు రావడానికి చెక్కు చేతిలో పెడుతూ "కొంతదూరం నడిచొస్తే, నీ మనసు కుదుట పడేలా వుంది. ఈరోజంతా కాలుగాలినపిల్లిలా వున్నావు" అన్నాడు. నాచేతిలో చెక్కుచూడగానే ఒక్కక్షణ కాలం తళుక్కుమని తట్టింది, ఆతొమ్మిది తరవాత సున్నా చేర్చి, తొమ్మిదిని తొంభై కిందదిద్దేస్తే ఈనరకంలోనించి నాస్నేహితురాలిని తప్పించడానికి సరిపోయిన సొమ్ము లభిస్తుందిగదా అని. ఈభావన ఎలాకలిగిందో నాకు తెలీదు. ఈ ఆలోచన ఒక్కమాటుతట్టి ఊరుకుంది. తరవాత దీన్నిగురించి ఆలోచించనేలేదు.

ప్రయత్నంకూడా ఏమీ చెయ్యలేదు. తరవాత ఏమిజరిగిందో నాకసలు గుర్తులేదు. గుమాస్తా '' అప్పినోట్లేరావాలా ? '' అనడం మాత్రమే జ్ఞాపకముంది. అప్పుడు నిద్రలోంచి మెలకువొచ్చి నట్టయింది. చేసినకార్యం అప్పుడుబోధపడింది. బయట కొచ్చిన తరవాత ఏబస్సుకిందయినా పడి చచ్చిపోదామా అనిపించింది. సొమ్మైనా పారేద్దామనుకున్నా ! కాని ఎలాగూ నేరం జరగనే జరిగింది కనక ఆవిడని రక్షించడమే మంచిదని తోచింది. టిక్కెట్లు కోసం ఖర్చుపెట్టినదీ, ఆవిడికి యిచ్చినదీ, అంతావృథా అయిపోయింది. నే కర్చుపెట్టిన చిల్లరతప్ప అంతా అలిగే ఇచ్చేశాను. ఇంతకార్యం ఎలాచేశానా అన్న ఆలోచనయి నన్ను విడవడంలేదు. కాని చేసినపని ఇప్పుడు తుడిచి వెయ్యలేను. ఇంకోవిధంగా జరిగితే ఎంత బాగుండి పోను !

[ఒక్కనిమిషం అంతా నిశ్శబ్దం]

ము. ప్లీ — కోర్టుకీ బాంకుకీ ఎంతదూరం ?

మోహ — యాభయి గజాలుండదు.

ము. ప్లీ — నీకు సుబ్బారావు చెక్కు ఇచ్చినది మొదలు సొమ్ము తీసుకున్నదాకా ఎంత టైము పట్టివుంటుంది ?

మోహ — నాలుగు నిమిషాలైనా వుండదు. అంతదూరమూ పరిగెత్తా !

ము. ప్లీ — ఆ నాలుగు నిమిషాల్లోనూ జరిగినదేమీ జ్ఞాపకం లేదూ ?

మోహ — ఊహూ. ఒక్కపరుగెత్తడం తప్ప.

మొ. ప్లీ — చెక్కుమార్చడం నీకుజ్ఞాపకమేలేదు ?

మోహ — లేదు. నిజంగా లేదు.

[మొ. ప్లీడరు కూచుంటారు. ఫిర్యాది తరఫు ప్లీడరు లేచి]

ఫి. ప్లీ — పరుగెత్తడంమాత్రం జ్ఞాపకముందీ ?

మోహ — ఆయాసంచేత ఊపిరి ఆడలేదు. బాంకుకి చేరే టప్పటికి !

ఫి. ప్లీ — చెక్కుమార్చడం జ్ఞాపకం లేదూ ?

మోహ — (వినిపించీ వినిపించనట్టు, హీనస్వరంతో) లేదు.

ఫి. ప్లీ — ఇదిగో, ఇలా చూడూ ! మీప్లీడరుగారు ప్రవేశ పెట్టిన శృంగారమంతా మరిచిపో. నిజంచెప్పు. ఈకేసు సామాన్య మైన ఫోర్జరీకంటె ఏమైనా భిన్నమయినదంటావా ? నువ్వేచెప్పు !

మోహ — ఆపొద్దున్నంతా సహం పిచ్చెక్కి తిరిగాను.

ఫి. ప్లీ — టట్. టట్. చెక్కులో తొమ్మిది తొంభై కింద దిద్దినప్పుడు, ఆచెక్కుమార్చినట్టు ఎవరికీ కుర్తుతెలియనంత నేర్పుతో అక్షరాలు వ్రాశావా లేదా ?

మోహ — ఏదో. అది అలాకుదిరింది !

ఫి. ప్లీ — తమాషాగానే కుదిరింది కాదూ (అని చిరునవ్వు నవ్వుతాడు) పోనీ, అయితే కౌంటర్ ఫాయిల్ మార్చింది ఎప్పుడు?

మోహ — బుధవారం.

ఫి. ప్లీ — అదికూడా తమాషాగానే కుదిరిందీ ?

మోహ — (మాట్లాడడు.)

ఫి. ప్లీ — కౌంటర్ ఫాయిల్ మార్చడానికి తగిన సమయం కోసం వేచివుంచవలసొచ్చిందనుకుంటాను. అవునా?

మోహ — (హీనస్వరంతో) అవును.

ఫి. ప్లీ — అది చేసినప్పుడుకూడా చాలా ఉద్రేకంలో వున్నావనవుకదా!

మోహ — మనస్సు చాలా పీకుతూనేవుంది.

ఫి. ప్లీ — పట్టుబడిపోతావేమోనన్న భయంచేతా?

మోహ — (చితికిపోయి) అవును!

జడ్జీ — చేసిన నేరాన్ని ఒప్పుకొని యజమానికి సొమ్ము ఇచ్చెయ్యడం ఒకటే ఘరానామార్గమున్న మాట తట్టలేదూ?

మోహ — ధైర్యంచాలిందికాదు.

ఫి. ప్లీ — పైగా ఈస్త్రీని లేవదీసుకుపోడం అట్టే వుండిపోయిందిగా!

మోహ — ఇంత పనీ జరిగిన తరవాత ఊరుకోడం చాలా అసందర్భంగా కనిపించింది. ప్రయోజనం లేకుండా అలాటి పని చెయ్యడమా? ఆత్మహత్య చేసుకున్నా ఒకటే!

ఫి. ప్లీ — సుబ్బారావు వెళ్ళిపోతున్నాడని తెలుసు. ఈ అనుమానం అతనిమీద పడుతుందని తట్టలేదూ?

మోహ — నాకు తెలియకుండా అంతా గడియలో జరిగిపోయింది. తరవాత తట్టింది.

ఫి. ప్లీ — అప్పుడైనా నేరం ఒప్పుకుందామని బుద్ధిపుట్టలేదూ ?

మోహ -- అక్కడికి వెళ్ళి రాద్దామనుకున్నా । సొమ్ము ఎలాగూ తీర్చివేద్దును.

ఫి. ప్లీ -- ఈలోగా అతన్ని పట్టుకు కేసు పెట్టినా ? —

మోహ -- అతను చాలా దూరాన్న వున్నాడని తెలుసు. వ్యవధి వుందనుకున్నా. ఇంత త్వరలో పట్టుబడుతుందనుకోలేదు ।

ము. ప్లీ -- (లేచి) చెక్కుబుక్కు రాజారావు జేబులోనే ఉండిపోవడంవల్ల, ఒక్కరోజు ఆలస్యంగా పట్టుబడితే, మోహనరావూ వెళ్ళిపోయి ఉండును. ఈసంగతి కోర్టువారికి జ్ఞాపకం చేస్తున్నా.

జడ్జీ -- సుబ్బారావుమీదకాక, తన మీదే అనుమానం కలుగుతుంది అన్న సంగతి ముద్దాయికి దృష్టిలో వుందా అన్నదే ఇప్పుడు మనం ఆలోచించవలసిన విషయం. సుబ్బారావు వెళ్ళిపోయిన దాకా, చెక్కుబుక్కు రాజారావు జేబులోవున్న సంగతి నీకు తెలుసా ?

మోహ -- నేను....అనుకున్నా....అతను.

జడ్జీ -- (కోపంగా) నిజంచెప్పు. తెలుసా, తెలీదా ?

మోహ -- (చాలా సన్నని గొంతుకతో) తెలీదు. తెలీడానికి అవకాశంలేదు.

జడ్జీ -- (ఫి. ప్లీ. తో) మీ సందేహ నివృత్తి అయిందా ?

ఫి. ప్లీ -- ఇలాటిజాడ్యం నీకు ఇదివరకెప్పుడైనా పట్టిందా ?

న్యాయం

మోహ — లేదు.

ఫ. ప్లీ — మధ్యాహ్నం మళ్ళీ పనిలోకి వెళ్ళడానికి మనస్థిమితం కలిగిందీ ?

మోహ — ఆ సొమ్ము తీసుకువెళ్ళవలసొచ్చింది.

ఫ. ప్లీ — తొమ్మిదిరూపాయలూ కాదూ ? అదిమాత్రం జ్ఞాపకముండేటంత తీక్షణంగా పుండేంబుద్ధి ? చెక్కుమార్చడం నిజంగా తెలియదే అంటావు ఇంకా।

[అని దిగ్భ్రమయంగా చూస్తుంటాడు]

మోహ — నాకు నిజంగా పిచ్చెక్కి ఉండావుంటే ఇలాటిపని చెయ్యడానికి ధైర్యం చాలకపోను.

ము. ప్లీ — (లేచి) తిరిగి ఆఫీసుకి వెళ్ళకపూర్వం టిఫిను తీసుకున్నావా ?

మోహ — ఆరోజంతా పస్తే. రాత్రి నిద్దర పట్టలేదు.

ము. ప్లీ — సరే. ఇప్పుడూ, ఆనాలుగునిమషాల్లోనూ జరిగిన సంగతులేమీ జ్ఞాపకం లేదంటావూ ?

మోహ — (ఒక్కనిమిషం ఆలోచించి) రామయ్యగారి మొహాన్ని గురించి ఆలోచించినట్టు జ్ఞాపకం।

ము. ప్లీ — రామయ్యగారి మొహమా ? దానికీ, నేనేరాపికీ సంబంధ మేమిటి ?

మోహ — ఏమీ లేదు।

ము. ప్లీ — ఈ ఆలోచన ఎప్పుడు తట్టింది? పరుగు ప్రారం భించక పూర్వం ఆఫీసులో వుండగానేనా?

మోహ — అవును. పరుగెత్తుతూవుండగాకూడా అదే ఆలోచన!

ము. ప్లీ — "నోట్లు కావాలా?" అని అడిగే దాకా అలాగే వుందేం?

మోహ — అవును. ఆమాటతో తిరిగి మనుష్య లోకంలో వద్దాను. కాని అప్పటి కంతా మించిపోయింది?

ము. ప్లీ. — సరే. (జడ్జీవైపు తిరిగి) ముద్దాయి తరపు సాక్ష్యం పూర్తయింది.

[జడ్జీ తల ఊపుతారు. మోహనరావు బోను దిగిపోతాడు.]

ము. ప్లీ — (తను రాసుకున్న నోట్సు చేత్తో పట్టుకుని) ప్రాసి క్యూషన్ ప్లీడరుగారు నావాదాన్ని ఎగతాళి చెయ్యడానికి ప్రయత్ని స్తున్నట్టు క్రాఎస్‌గ్జామినేషన్‌లో సూచనలు చూపించారు. ఈపాటికే, నేను కోర్టువారి యెదుట పెట్టిన సాక్ష్యంవల్ల "ఈ ముద్దాయి ఏఖ ముగా తనచేష్టలకి తాను భాధ్యుడుకాడు. ఉద్రేకాతి శయంవల్ల కలి గిన మానసిక ఆందోళన చిత్తభ్రమ కలగజేసి, అతనికి తాత్కాలి కోన్మాదావస్థను కలిగించింది" అన్నవిషయం నిస్సందేహంగా రుజువయినట్టు మీకు తోచకపోతే నేను ఇప్పుడు ఏం చెప్పినా లాభం లేదు. నా వాక్చాతురితో మీ హృదయాలని ద్రవింపజేసి జాలి కలిగించాలని నా ప్రయత్నమూ కాదు; ఉద్దేశమూ కాదు. శృంగారపు గాథతో ఈకేసు మూల విషయాన్ని మరుగుపరుస్తు

న్నానని మా స్నేహితుడు నిందించాడు. అలాటికార్యం నే నేమీ చెయ్యలేదు. నేను చేసినపని, ఒక్కమారు తెర తొలగించి, నిండు ప్రాణంతో కొట్టుకుంటున్న జీవితస్వరూపాన్ని మీ యెదుట పెట్టడం మాత్రమే. ప్రతినేరానికీ కారణ భూతంగా జీవితపు సంఘర్షణ ఒకటి వుండి తీరుతుంది. మనం ఇప్పుడు ఒక మహానాగరిక సంఘంలో, కాలంలో జీవిస్తున్నాము. మోటుతనం, కరకుతనం, బాధ, హింస-వీటికి గురియైన వ్యక్తితో మనకి ప్రత్యేక బాంధవ్యం లేకపోయినా, మనని పూర్తిగా కలతపెట్టేస్తాయి. అదే ఒక స్త్రీ హింసింపబడుతోంది అనండి. అందులో మనం గాఢంగా ప్రేమించిన స్త్రీ. మీకు అటువంటి పరిస్థితుల్లో కలిగే భావాలు ఊహించుకోండి ఒక్కమాటు. ముద్దాయి వయస్సులో మనభావాలు ఎంత ఉద్రేకంలో వుంటాయో జ్ఞాపకం తెచ్చుకోండి. జ్ఞాపకం తెచ్చుకుని, ఒక్కమాటు ముద్దాయిని చూడండి. తాను ప్రాణాధిక్యంగా ప్రేమిస్తున్న స్త్రీ హింసింపబడుతూ వుంటే గాభరాపడకుండా చూసి ఊరుకోగలిగిన రాతి గుండెవాడు కాదు. కనక కర్తవ్యాకర్తవ్య నిర్ణయశక్తి ఒక్క తృటికాలం అతనిని త్యజించింది. ఒక్క నిమిషం అంధకారం ఆవరించింది. దుఃఖంలో, ఆవేదనలో ఆత్మహత్య చేసుకుంటున్న వ్యక్తులని మనం ఎరుగుదుము. వారు పిచులని కాని, నేరస్థులని కాని మన అభిప్రాయం కాదు. ఆ పరిస్థితుల్లో మనుష్యులు ఇతర నేరాలు కూడా చెయ్యడానికి అవకాశముందనీ, సాధారణంగా చేస్తారనీ కూడా మనం గుర్తించాలి. తప్పు

చేసినంత మాత్రాన్ని నేరస్థుడని యెంచి శిక్ష విధించడం కానిపని అతనికి " నేరం చెయ్యాలి " అనే దురుద్దేశం లేదు కనక, " తన అవయవాలు స్వాధీనం తప్పిన ఒక రోగి " అని చికిత్స చేయవలసిందే కాని, నేరస్థుడని పరిగణించి శిక్షించడం అనుచితం. దురుద్దేశంతో చెయ్యనిది నిజంగా నేరంకాదు. దురుద్దేశం లేశమయినా ఈ ముద్దాయికి లేదని సాక్ష్యం ద్వారా నేను నిరూపించాను. కనక ఈ ముద్దాయి " నిర్దోషి " అని మీరు నిర్ధారణకి రావాలి. చేసినది ఒక్క తప్పు. అది ఒక్క త్రుటికాలంలో జరిగిపోయింది. జరిగిపోయిన కార్యాన్ని మార్చడానికి మనం అసమర్థులము ! అశక్తులం !! ఒక్కమాటు చెక్కుదిద్ది, సొమ్ముకోసం అందిచ్చిన తరువాత ఎంత పశ్చాత్తాప పడినా. తను చెయ్యగల కార్యం లేదు. " న్యాయ " మన్న బోనులో చిక్కుకున్న ప్రాణి బయట పడడానికి వీలులేదు. ఇతను ఆనాలుగు నిమిషాల్లోనూ కాలుజారి బోనులో పడ్డాడు. మన శాసనాల్లో జీవం లేక పోవడంచేత, న్యాయ పరిపాలనలో మానవహృదయాన్ని అర్థం చేసుకోగల ప్రజ్ఞకి తావు లేదుకనక, మన ముద్దాయి వంటివారు అనేకమంది ప్రతిరోజూ నశించిపోతున్నారు. ఇతన్ని నేరస్థుడు అని వాత పెట్టవద్దు. నేరం చేసే రకపు మనిషి అని శిక్షించి ముద్ర వేస్తే కొద్దికాలంలో ఆవిధంగానే మారడానికి అవకాశ మెక్కువ. " న్యాయం " అనేది ఒక మహారథం. కదిలినతరవాత ఆపడానికి శక్తి ఎవరికీ లేదు. అడ్డు తగిలిన దురదృష్టవంతుల మీదినించి రథచక్రాలు పోవలసినదే.

ఇతను "కొంచెం తప్పుదోవని పట్టిన వ్యక్తి" అని పరిగణించి. మంచిమార్గానికి తిరిగి రావడానికి తగినపరిస్థితులు కల్పించి. అతనికి మరో అవకాశం ఇవ్వవలసిన విధి మనది; సంఘానిది. నేరస్థుడని ఖైదు చెయ్యండి: జీవితం ధ్వంసం చేసినట్టే! అతను చేసిన నేరాన్ని. పడిన పశ్చాత్తాప ఆవేదనలని పోల్చి చూడండి. ఈనాటికి రెండు నెలలనుంచీ విచారణకోసం జైలులో వున్నాడు. ఈలోపల అతనుపడిన ఆవేదన ఊహించుకోండి. శిక్ష ప్రయోజనం కసి తీర్చుకోడం కాదు. కసితీర్చుకునే కాంక్ష పశుత్వం. నేరం తిరిగి జరక్కుండా చెయ్యడమే శిక్షకి పరమావధి. తాను జైలులో గడిపిన రెండు నెలలూ ఎన్నటైనా అతను మరచి పోగలడా? తగిన శిక్ష అప్పుడే జరిగింది. న్యాయ రథచక్రాలు కొంత ఇతనిమీదికి ఎక్కనే ఎక్కాయి. ఇంకా వెళ్ళనిస్తే, ( చిటికేసి ) ఎందుకు పనికిరాదు ...

[ అని కూచుంటాడు. ఒక్క నిమిషం నిశ్శబ్దం. ఫిర్యాదు తరఫు ప్లీడరు నెమ్మదిగా లేచి తాపీగా తన ఉపన్యాసం ప్రారంభిస్తాడు ]

ఫి. ప్లీ — ఈకేసులో జరిగిన విషయాలని గురించి వివాదం లేదు. తప్పుడుకేసు పెట్టామని వారి వాదం కాదు. నేరం ఏకారణంచేత జరిగింది అన్నసంగతి అనవసరం. ప్రస్తుతం. కోర్టులో దాని ప్రశంసఅసలు రాకూడదు. అయినా ఈ ముద్దాయి నేరం చెయ్యడానికి గల కారణాన్ని మీ అందరికీ విశదంచేసి, ప్లీడరుగారు చర్చించారు. శృంగారపు తళుకు ప్రవేశపెట్టారు ...లేదని

అంటేమటుకేం.... ఈ కిటుకు మీరు తెలుసుకున్నట్టయితే కేసంతా మీకు అర్థమయిందన్న మాటే। సావధానంగా చిత్తగించాలి. "తాత్కాలికోన్మాదం కలిగింది" అన్న వాదం ఒక్కసారి పరిశీలిద్దాం. మీరు సుందరమ్మ చెప్పిన సాక్ష్యం విన్నారు. ఆరోజు ఉదయం అతన్ని వొదిలివెళ్ళినప్పటికి అతనికి మతిచలించ లేదని ఆవిడ సాక్ష్యం చెప్పింది. ప్లీడరుగారు అన్నట్టు దుఃఖాతిశయంచేత మతి చలిందాలే అనంది। ఆసమయంలోనే కదా, అది న్యాయంగా జరగవలసింది।। సరే. హెడ్ గుమాస్తా రామయ్యగారి సాక్ష్యం విన్నారు. "ముద్దాయిమనసు మనసులో ఉన్నట్టు తోచదు" అన్నారు. ఆమాటకి నాకు అర్థం బోధపడలేదు. ఆయనమాత్రం ఇది మీకు బోధపడుతుం దనుకుంటున్నాడు. ఈమాటకి అర్థం ఏమయినా, "మతిచలిచడం" మాత్రం కాదన్నమాట స్పష్టమేగా। ఇక సుబ్బారావు చెక్కు ఇతని చేతి కిచ్చినప్పుడు – సుబ్బారావు ఇప్పుడిక్కడ లేకపోడం మన దౌర్భాగ్యమే – కాని చెక్కు చేతులో పెడుతూ సుబ్బారావు అన్నమాటలు ముద్దాయి మన అందరికీ చెప్పాడు. అంటే అప్పటికి మతి చలించ లేదన్నమాట. లేక పోతే ఆ మాటలు జ్ఞాపకముండకపోను. అతను సొమ్ము పుచ్చుకున్నప్పుడు మతి స్థిరంగానే వుందని గుమాస్తా చెప్పాడు. అంటే ఒంటిగంటా పదినిమిషాలకి బాగావుంది, ఒంటిగాంటా పదిహేను నిమిషాలకి బాగావుంది. నేరంతప్పించుకోడానికి మాత్రం "ఆ నాలుగు నిమిషాలూ మతి చలించింది" అనుకోవచ్చునన్న వాదం

మాత్రం మనకి మిగులుతుంది. నాకు ఈ వాదంవింటే సవ్వొస్తోంది. ఇంత అసందర్భపువాదాన్ని పరీక్షించి, దానిలోని అసంగతవకలు మీకు విశదపరుస్తూ మీకాలం పాడుచెయ్యవలసిన అవసరమే లేదని నాఅభిప్రాయం. ఈ చొప్పదంటువాదంలో ఎంత బలముందో ఈపాటికే మీకు తెలిసిపోయివుంటుంది. ఇతను మన ధర్మశాస్త్రాల్లో పేర్కొన్న మహానేరాల్లో ఒక నేరంచేశాడు. పైగా నేరాన్ని మరోవ్యక్తిమీదికి తోసెయ్యాలని ప్రయత్నించాడు. అదీ గాక, సంసారం చేస్తున్న స్త్రీని లేవదీసుకు పోదామని ఈ నేరం చేశాడు. ఈపరిస్థితుల్లో ముద్దాయి దోషి అని నిర్ధారణకి రాక తప్పదు. అది మీకర్తవ్యం. మీవిధి మీరు నెరవేర్చుకోవాలని మాత్రమే నే చెప్పేది........

[ అని కూర్చుంటారు. అంతా నిశ్శబ్దం ఒక్కక్షణం ]

జడ్జి – (జూరీవైపు కొంచెం ముందుకువొంగి) మీరుసాక్ష్యాన్నీ, దానిపైన జరిగిన వ్యాఖ్యానాలనీ విన్నారు. మీరు ఏవిషయాల మీద మీ అభిప్రాయం ఇవ్వాలో చెప్పటంపటుకే ఇప్పుడు నాకర్తవ్యం. విషయాలు అన్నీ ముద్దాయిపక్షంవారు ఒప్పుకున్నారు. కొంటరుఫాయిలు మార్చడంతో సహా. డిఫెన్సువాదం ఇది :" ఈ నేరం జరిగినప్పుడు ముద్దాయి తాత్కాలికోన్మాద స్థితిలో ఉండడం వల్ల అతని చేష్టలకి అతను బాధ్యుడుకాడు " అని. మీకు సాక్ష్యం వల్ల ఉన్మాదస్థితిలోనే ముద్దాయి ఈ నేరంచేశాడని తోచినట్టయితే " నేరం చేశాడు ; కాని మతి స్థిరంలేదు '' అన్న నిర్ధారణకి

నడతవల్ల ఒక నిర్దోషికి ప్రమాదం ఏర్పడింది. ఇది నువ్వు నీ బుద్ధికుశలత వినియోగించి, కావాలని చేసినపని. ఇతరులు నీ మార్గం అనుసరించ కుండా కాపాడవలసిన బాధ్యత, విధి నామీద వుంది. నీకు శిక్షవిధించడమే అన్యాయమని వాదించారు మీ ప్లీడరుగారు. అతని ఉపన్యాసధోరణి నాకు అర్థంకానేలేదు. న్యాయమన్నది ఒక పెద్దసౌధం. మనఅందరికీ తలదాచుకోడానికి ఆశ్రయమిచ్చిన మహాసౌధం. సౌధనిర్మాణంకాదు నావిధి దానిని వినియోగించడమే. నువ్వుచాలా హీనమయిన నేరం చేశావు. సంఘక్షేమంకోసం, నాకిచ్చిన అధికారాన్ని దుర్వినియోగంచేసి, నీకు దయ చూపించలేను. కనక, నీకు మూడేళ్ల కఠినశిక్ష విధిస్తున్నాను....

[ జడ్జీగారు తీర్పు చెబుతున్నంతసేపూ మోహనరావు నిస్తబ్ధుడై వింటాడు. పూర్తిఅవగానే తలవాలి పోతుంది. పోలీసులు అతన్ని తీసుకు పోతూంటే సుందరమ్మ మూర్ఛపోతుంది; కోర్టులో గొడవ. ఆవిడని మెల్లిగా పైకి, పట్టుకు తీసుకుపోతారు ]

జడ్జీ — (గుమాస్తాతో) తరవాత కేసు పిలు.

గుమా — ౩౪ of ౧౯౩౪. వెంకయ్యగారు,

[ ‘ వెంకయ్య గారూ. వెంకయ్యగారూ’ అని కేకలు. ]

[ తెర ]

# మూడో అంకం

## మొదటి రంగం

[ జైలు సూపరింటెండెంటుగారి గది. సూపరింటెండెంటు బుగ్గమీసాలతో గంభీరంగా వుంటాడు. అతనికి కొంచెం ముసలి మొహం ]

సూప — ( రంపంలాటి ఓ వస్తువు పరిశీలిస్తూ ) తమాషాగా వుంది పనిముట్టు ! ఎక్కడ దొరికింది ?

హె వా — వెంకటి చాపకింద ! పూచలుకొయ్యాల ప్రయత్నం కాబోలు.

సూప — వెంకడా ? పాత దొంగేనేమో ,

హె. వా. —. కాకేం ? ఇది నాలుగో మాటు జైలుకి రావడం. వొళ్ళు వాయిగొట్టినా లాభం లేకుండాపుంది. దెబ్బలకి అలవాటు పడిపోయాడు. ఒక్కమాటుజైలు రుచిచూస్తేచాలు. మళ్ళీమళ్ళీ తయారవుతూనే వుంటారు !

[ మాట్లాడుతూవుండగా నౌకరు ప్రవేశం. "తమరిని చూడాలని ఎవరో వొచ్చారు " అంటాడు ]

సూప -- ఎందుకు ?

నౌక -- పంపించెయ్యమని శలవా ?

సూప -- రమ్మను !

[ నౌకరు వెళ్ళిపోతాడు మెల్లిగా అడుగులేసుకుంటూ రామయ్యప్రవేశం ]

రామ -- శ్రమిచ్చినందుకు క్షమించాలి. ఇక్కడున్న ఓకు ట్టాడి విషయంలో....

సూప -- ఇక్కడ కుట్టాళ్ళు కావలసినంతమం దున్నారు ?

రామ -- నాకు కావలసెంది ఒక్కదే రెండి. పేరు మోహన రావు. పోర్జరీనేరం. ( సూపరింటెంటుగారికి తన విజిటింగ్ కార్డు అందిస్తూ ) రాఘవయ్యగారి హెడ్డుగుమాస్తాని. రాఘవయ్యగారి పేరు విననివారు పట్నంలో వుండరుగా ?

సూప — (విసుగుతో) సరే. ఇప్పుడు నాతో మాట్లాడవలసిన పనేమిటి ?

రామ -- నేను అసలు ఇక్కడికి రావలసినవాడినికాదు కాని అతని అప్పగారు నాదగ్గిర కొచ్చి బతిమాలుకుంది. తల్లి, తండ్రీ లేరు పాపం। ఆడవాళ్ళు దుఃఖపడితే నేను చూసి వూరుకోలేను. మోహనరావంటే నాకు మొదటినుంచీ అభిమానం. నాచేతికింద పనిచేశాడు. ఓశాఖవాళ్ళం....రాక తప్పిందికాదు.

సూప -- అతన్ని ఎవరూ చూడ్డానికి వీల్లేదండీ. ప్రస్తుతం చీకటికొట్టులో వున్నాడు.

రామ — చీకటికొట్టులోనే ? రామరామ। అతనలా ఒక్కడూ వుండలేదండీ. నే నెరుగుదునుగా।

సూప — మరేం ఫరవాలేదులెండి. మొదట కష్టంగా వున్నా, తరవాత అలవాటయిపోతుంది. ఈ ఖైదీల సంగతి నేనూ ఎరుగుదునుగా ।

రామ -- చాలా జాలేసింది మొన్న చూసినప్పుడే. ఇంకా కుర్రాడేకాదండీ. " శాంతంగా వుండవోయి " అన్నా " శాంతం గానా ? జైలులో ఒక్కరోజు, పైన సంవత్సరం పెట్టు ఆలోచన లతో తలబద్దలయిపోతుంది. నా ఖర్మ మింతే " అని ఏడ్చాడు. మొగాడు ఏడిస్తే ఏమి బాగుంటుంది ?

సూప — పెళ్లయిందా ?

రామ — లే....దు, గా... ని... అలాటి లంపటమే మరో టుంది. అదంతా మరోగాథ.

సూప — ఊఁ. బాగుదూ, ముందా లేకపోతే జైళ్లన్నీ మూసె య్యొచ్చును.

రామ — అవుననుకోండి ...ఆ సంగతే చెబుదామనుకున్నాను. అతను మహావేదనపడుతున్నాడు. మూడేళ్ల ఖైదులో వుండి పోవాలి. ఒక్కమాటు ...

సూప — వీల్లేదండి. రూల్సుకి వ్యతిరేకంగా నడవడానికి వీల్లేదు.

రామ — అతని మనస్సంతా చెదిరిపోతుందిమరి. పైగా ఒక్కట్టి చీకటికొట్టులో పారేశారని చెప్పారు ।....అయితే, తెలీక అడుగుతాను, కొట్టడంలాటిది ఏమీజరగదుకదా ।

సూప — అవసరమైతే కొట్టనూ కొట్టాలి : శిక్ష అనుభవించ డాని కొచ్చాడుగాని, అత్తవారింటికి రాలేదుకదా ।

రామ — శ్రీరామచంద్ర, శ్రీరామచంద్ర! ఇహ ఆకుఱ్ఱాడు బతికి బయటపడే దెలాగ?

సూప — ఇలాటివాళ్లని ఎంతమందిని చూశాం కాదండీ.... విడిచిపెట్టినతరవాత ఆరునెలల్లో ఇక్కడికి మళ్లీ తయారవడూ!

రామ — జైలుతరిఫీదు అందుకే పనికొచ్చేటట్టుంది చూస్తే. ఇదేం శిక్షండీ! మన పెంపుడు కుక్కపిల్ల మన్ని బరికిందనుకోండి. కొట్టులోపడేసి దాచుతామా?

సూప — నేరస్థుడు కుక్కపిల్లకాదు, చూశారా! మంచి చెడ్డలు తెలుసుకునే జ్ఞాన ముంది అతనికి!

రామ — కొంటె జ్ఞానం తెప్పించ గలరండీ, ఎక్కడన్నా? ఇది గాదు పద్ధతి....

సూప — మీకేమున్నా జైళ్ళ అనుభవ ముందా!

రామ — కుక్కల్ని చూడండి. దయగాచూస్తే, ఏపనిచూపించినా చేస్తాయి. ఒంటరిగా పారేసి బాధిస్తే, క్రూరమృగాలకింద తయారవుతాయి.

సూప — జైళ్ళవిషయంలో మాకు ఎక్కువ అనుభవ ముంది. ఖైదీలకి ఏది అవసరమో మాకు తెలుసు. మీరు అనవసరంగా క్షోభ్యం కలగ జేసుకుని ప్రయోజనం లేదు.

రామ — కాని నాకు ఇతన్ని తెలుసు. "ఎక్కడమ్మా నీకు బాధ" అన్నా. " నేచెప్పలేనండీ, రామయ్యగారూ! కాని ఒక్క

క్కప్పుడు తల గోడ కేసి కొట్టుకోవాలని బుద్ధి పుడుతుంది"
అన్నాడు. ఏమీ బాగా లేదు పరస !

సూప — (డ్రాయరులోనించి కాగితాలు తీసి వెదుకుతూ) అతని
కొచ్చిన ప్రమాదం ఏమీ లేదు. డాక్టరు రిపోర్టు బాగానే వుంది.
తూనిక తగ్గలేదు. రెండు పూటలా భోజనం బాగానే చేస్తున్నాడు !

రామ — అతని మనస్సు పాడయిపోతుందేమో నని నాబాధ !

సూప — మరేమీ భయంలేదు. కొత్తగనక అస్తమానమూ
విచారిస్తూకూచుంటాడుగాని ! కొద్దిరోజుల్లో అలవాటయిపోతుంది.

రామ — అదే నాగొడవ. జైలుకి అలవాటయిపోతే, నేరాలకీ
అలవాటయిపోతారు. ఇంక వాడి గతేమిటి ?

సూప — నేరం చేసినప్పుడు ఆ సంగతి ఆలోచించలేక
పోయాడూ ?

రామ — క్షమించాలి. మీతో ఘర్షణపడ్డం నాకిష్టంలేదు.
వెళ్లొస్తా. శలవు. (హె. వార్డరువైపు తిరిగి) శలవు. (అని
కొంచెం దూరం వెళ్లి మళ్లీ తిరిగొచ్చి) చూడండి. ఒక్క మనవి.
ఈ స్త్రీ వుందే....ఒక్కమాటు అతన్ని చూడనిస్తే....ఇద్దరికీకూడా
పండుగ. ఈ ఒక్కమాటూ కరుణించలేరేం !

సూ — కరుణించలేమండీ, మేం కరుణించలేం. మేం దయ
తలచి, నేరస్థులందరినీ వూరిమీద విడిచిపెడితే ఇహ మీరు
బతికినట్టే !....

రామ — వూరిమీద విడిచిపెట్టమనలేదుగా నేను....కొంచెం దయగా చూస్తే....

సూప — దయగా చూస్తే మరీ పేట్రేగిపోతారు బాబూ. మీకు తెలీదు. జైలుసర్వీసులో నాబుర్ర పండిపోయింది. నాకు పాఠంచెబుతానంటా రేమిటిమీరు ? దెబ్బకి దెయ్యం ఝుడుస్తుం దండీ....ముద్దెట్టుకుంటానంటే, ముక్కంటుకుంటుంది !

రామ — (నొచ్చుకుంటూ) సరేలెండి. మిమ్మల్ని అనవస రంగా కష్టపెడుతున్నాను. క్షమించండి .... (అని బయటికి వెళిపోతాడు.)

సూప — ఏం మనిషి. బొత్తిగా లోకజ్ఞానం లేదేం ?.... (హె. వా. తో) అలిసిపోయా నితనితో మాట్లాది .... కాస్త కాఫీ తెమ్మని చెప్పు.

[ తెర ]

## రెండో రంగం

[ జైలుకొట్లు. సింగిల్ సెల్సు. పక్కపక్కని మూడునాలుగు కొట్లు కని పిస్తూ వుంటాయి. ఒకదాంట్లో వెంకడు. మరోదాంట్లో మోహనరావు. యితర కొట్లలో కూడా కొట్టుకి ఒకరు చొప్పున మనుషు లున్నారు.

హెడ్డువార్డరు వెంకడున్న గదితలుపు తాళం తీస్తాడు. వెంకడికి నిజంగా నలభై యేళ్లు దాటలేదుగాని, అరవయ్యేళ్ల మనిషిలా కనిపిస్తాడు. కొట్టులో అడ్డంగా పడుకుని వుంటాడు. చప్పుడికి కళ్లెత్తి చూస్తాడు కాని లేవడు. ]

వ్యాయం

హె. వా — ఏరా, వెంకా! మరీ పొగరెక్కిపోతోందే? షూపరిండెంటుగా రొచ్చినా కూడా లేవడం మానేశావే? (అని వెంకడిని ఒకతన్ను తన్నుతాడు) బయటికి రా!

వెంక — సెగనేకుండా వున్నాను బాబయ్యా!

హె. వా — రోగమా? లే!

వెంక — బొమికలు యిరగపొడిసేసినారు బాబయ్యో.

హె. వా — ఈ దొంగవేషాలకేమిల్లే? (అని కఱ్ఱతో ఒకటి పొడతాడు. వెంకడు 'అమ్మయ్యో' అని మూలుగుతూ లేవలేక లేవలేక లేస్తాడు.)

సూప — (రంపం చూపిస్తూ) ఇదేమిట్రా? ఏమిటికథ?

వెంక — నానేం ఎరగను బాబయ్యా.

సూప — సువ్వేరక్కపోతే నిగదిలో ఎలా దొరికిందిరా, వెధవా? నాలుగుమాట్లు జైల్లో వున్నావు. విస్సు విడిచి పెట్టినా, మళ్ళీ నేరంజేసి జైల్లోకొస్తావుగదా, పారిపోవాలని సొదుబుద్ధేం!

వెంక — మీపాదాలతోడు బాబయ్యా, నానేం ఎరగను!

సూప — ఇది నీ కెలా వచ్చిందో చెప్పు! నిజం చెబితే శిక్ష కొంత తక్కువ చేయిస్తా!

వెంక — నిజం బాబయ్యా! నిజమే సెబుతుండా! నా నేం ఎరగను.

సూప — అయితే సీఖర్మం! పాతిక కొరడాదెబ్బలు కొట్టి చేతికీ కాళ్ళకీ కలిపి సంకెళ్ళు వెయ్యండి. (హె. వా. తో) తీసుకుపో వీణ్ణి.

వెంక — ఇప్పటికే శానా కొట్టేశినారు బాబయ్యా. మీపాదా లట్టుకుంటాను బాబయ్యా. ఇహ బతకను (అని సూప. కాళ్ళ మీద పడిపోతూవుంటే ఓ వార్డరు ఒక్క తోపు తోస్తాడు. దాంతో వెంకడు 'వింగ్' లో వెళ్ళి పడతాడు. వార్డరు వెంకడిని ఓ తన్ను తంతాడు. "చచ్చాను బాబయ్యో" అని వెంకడు మూలుగుతాడు.)

సూప — ఇలాటి దెబ్బ లెన్ని తిన్నావో యిదివరకు. మరేమీ చావవు... పో.

[వెంకడిని వార్డరు బయటికి ఈడ్చుకుపోయాడు. దూరం నుంచి మూలుగు విన్పిస్తుంది. హె. వార్డరూ, సూప. మోహనరావున్న గదిదగ్గిర కొస్తారు. అతని గది తలుపు తీసి, అతనిని బయటికి తీసుకొస్తాడు వార్డరు]

సూప — తల గోడకేసి కొట్టుకుంటున్నావని వార్డర్లు ఫిర్యాదు చేశారు! ఏం, బుద్ధిలేదూ? తలతో రాతిగోడని బద్దలుకొట్టి పారి పోవాలని చూస్తున్నావేం?

మోహ — (వొణుకుతూ) నేనా? పారిపోవాలనా? నే నెక్కడికి పారిపోగలను?

సూప — మరి తల గోడకేసి ఎందుకు బాదుకోడం?

మోహ — రాత్రిళ్ళు నిద్దరట్టడంలేదు. చీకటి పడేసరికి అన్నీ భూతాల్లా కనిపిస్తున్నాయి; "నా కీజన్మలో విడుదల కాదేమో! నే నీ జైల్లో చచ్చిపోతానేమో" నన్న భయం పట్టుకుంటోంది.

సూప — మరేం భయంలేదు. కాని జాగ్రత్త! తల గోడనేసి కొట్టుకోడం జైలు రూల్సుకి వ్యతిరేకం! ఇక్కడ డిసిప్లినుకి ఏవిధంగానూ భంగం రానివ్వకూడదు. మళ్ళీ ఇంకోమాటు నువ్వు తల కొట్టుకున్నావని తెలిసిందా, నీక్కూడా శిక్ష వెయ్యవల సొస్తుంది. తెలిసిందా?

మోహ — తెలుస్తూనే వుంది.

సూప — పో. లోపలికి పో.

[ మోహనరావు 'బతికాను దేవుడా' అనుకున్నట్టు తన గదిలోకి ఒక్క పరుగు ఉరుకుతాడు. వార్డరు పైన తాళం వేస్తాడు. సూపరింటెండెంటూ, వార్డర్లూ మెల్లిగా నడిచి వెళ్ళిపోతారు. ఒక్క నిమిషం నిశ్శబ్దం. స్టేజిమీద ఎవరూ వుండరు. పైన కొరడాదెబ్బల ధ్వని. నేలమీద కూచునివున్న మోహనరావు గాభరాపడిపోతూ లేస్తాడు. పులి బోనులో తిరిగినట్టు అటూ యిటూ తిరగడం ప్రారంభిస్తాడు. పైన మళ్ళీ కొరడాదెబ్బ. "అమ్మో. అమ్మో" అని కేకలు. మోహనరావు అటూ యిటూ పరుగు ప్రారంభిస్తాడు. మళ్ళీ పైన దెబ్బలచప్పుడు. "బాబోయ్" అని పెద్ద ఆర్తనాదం ఆ తరవాత పెద్దమూలుగు. మోహనరావు ఇంక ఆపుకోలేకపోతాడు. అతని శరీరమంతా కంపించి పోతోంది. తల గోడనేసి బాదుకోడం ప్రారంభిస్తాడు. ]

[ తెర ]

# నాలుగో అంకం

[ప్లీడరుగారి ఆఫీసు. సరిగ్గా మొదటి అంకంలో లాగే ఏర్పాట్లు. రామయ్య ఒక్కడూ కూచుని వ్రాసుకుంటూవుంటాడు. సుందరమ్మ మెల్లిగా లోపల ప్రవేశిస్తుంది. కట్టుకున్న చీర మాసింది; ఒహాపురాతన మయింది. స్థితి ఏమీ బాగూ లేదని సూచించే దుస్తులు. రామయ్య తన రాతగొడవలో వుండి సుందరమ్మ రావడం కనిపెట్టలేదు. ఆవిడ కొంతసేపు నించుని, ఆయనదృష్టి మళ్లించడానికి చిన్న దగ్గు దగ్గుతుంది. రామయ్య తలెత్తిచూసి సుందరమ్మని గుర్తుపడతాడు.]

రామయ్య — నువ్వేనా ? గుర్తు పట్టలేకపోయాను. చూసి రెండేళ్లు దాటిపోయినట్టుంది ? కూర్చో. అందరూ కులాసాగా వున్నారా ?

సుంద -- ఆ. నేను ఇదివరకున్నచోట వుండడం లేదు.

రామ — కానిపని ఏమీ చెయ్యలేదుకదా !... మోహనరావుని ఈపాటికి విడిచిపెట్టేవుండాలికాదూ ! నీకు కనిపించాడా ?

సుంద -- ఆ. నిన్న అకస్మాత్తుగా కలుసుకున్నాం !

రామ -- కులాసాగా వున్నాడా ?

సుంద -- ఎక్కడా పనిదొరకడం లేదట. భయంకరంగా తయారయాడు. మీరేమైనా సహాయంచేస్తే ...

రామ — నేనా ? నే నేం చెయ్యగలనూ ?....

సుంద — మళ్లీ ఈ ఆఫీసులో ఉద్యోగం దొరికితే....అతన్ని గురించి మీకు తెలియనిదేమీ లేదుగా ?....

రామ — (నిర్ఘాంతపోయి) ఈ ఆఫీసులోనే ?

సుంద — (కన్నీళ్లపెట్టుకొని) ఇంక ఎవరి దగ్గిరకీ వెళ్లడానికి ఆసలే లేదు. ఎప్పుడైనా చేస్తే మీరే సహాయం చెయ్యాలి !

రామ — ప్లీడరుగారితో మాట్లాడుతా ననుకో. కాని లాభ ముంటుందని తోచదు.

సుంద — నాతో వొచ్చి, పైన నించున్నాడు.

రామ — (గాభరాపడుతూ) వొద్దొద్దు. పిలిచేదాకా లోపలికి రావొద్దను. సంగతి సందర్భాలన్నీ కనుక్కోక మునుపే ప్లీడరుగారి కంట బడితే మొదటికే మొప్పం రావచ్చు.

సుంద — మరిచిపోకండి. మీ మేలు మరచిపోను. (అని బయటికి వెళ్ళిపోతుంది. రామయ్య మళ్ళీ రాసుకోడం ప్రారంభి స్తాడు. ఇంతలో మోహనరావు మెల్లిగా లోపలి కొస్తాడు. మాసి, చిరిగిపోయిన చొక్కా. పంచెకూడా అదే స్థితిలో వుంది. పైనో పాతఖండువా. తనొచ్చినట్టు తెలపడానికి ఓ చిన్న దగ్గు దగ్గుతాడు. రామయ్య తలెత్తి చూసి పెదివి విరుస్తాడు.)

రామ — వొద్దని చెప్పి పంపించినా, మాట వినిపించుకోకుండా వొచ్చేశావుకదా ! సరేలే, రానే వొచ్చావు. కూచో.

మోహ — (భయంభయంగా ప్లీడరుగారి గదివైపు చూస్తాడు.)

రామ — ఇంకా రాలేదు. ఎలా వున్నావు ?

మోహ — ఏదో ప్రాణాలతో వున్నా.

రామ — (పరధ్యానంగా) ప్రాణాలతో వున్నావా ? చాలా సంతోషంగా వుంది. ప్లీడరుగారితో నీవిషయం మాట్లాడతానని

మాటిచ్చాను. నెమ్మదిమీద కార్యం కావాలి కాని తొందరపడితే లాభంలేదు.

మోహ -- నాకు మరొక్క అవకాశ మివ్వండి. చాలు. చేసిన తప్పుకు వెయ్యిరెట్లు శిక్ష అనుభవించాను. జైల్లో వున్నప్పుడు తూకం పెరిగానంటారు. మతి చెడిపోయినా, తూకం పెరిగితే చాలు వాళ్ళకి.

రామ — నీకు అలాటి జబ్బేమీ పట్టుకోలేదుగదా, కొంప తీసి! .... సరేగాని నీకేదో వుద్యోగం దొరికిం దనుకున్నాను.

మోహ -- దొరికిందిగాని, నన్ను పోలీసువాళ్ల బతకనిస్తేనా? వీళ్లు పదిమాట్లు నా చుట్టూ తిరిగేసరికి యజమానికి గాభరావేసి, నన్ను పొమ్మన్నాడు. దొంగని ఆఫీసులో పెట్టుకోడం ఎవరి కైనా భీతిగానే వుంటుంది చూడండి.

రామ — అనవసరంగా తిట్టుకుని ఏం ప్రయోజనం....నిన్ను శనిపట్టుకువేధిస్తున్నాదోయ్ ... మీ వాళ్లెవరూ నీకు సహాయం చెయ్యరూ?

మోహ — మా అక్కకి ఒకర్తెకి క్షయ. లేవలేని స్థితిలో వుంది. రెండోదాని మొగుడు....

రామ — అవునవును. నే విన్నా....

మోహ — నే మొన్న వాళ్లింటికి వెళ్లేసరికి, వాళ్లప్పుడే భోజనానికి కూచున్నారు. నన్ను చూసి మా అక్కయ్య లేవబో యింది కాని మా బావ గుడ్లెర్రచేసే సరికి కూలబడవలసొచ్చింది. "ఎందుకొచ్చినట్టు" అన్నాడు మా బావ. మానాభిమానాలు

చంపుతుని. "భోజనానికి కూచో మనవుటోయి" అన్నాను. "దానికేం లే, మనమేదో నిర్ధారణకి రావాలి. నువ్వు నా కొంప మీదికి ఎలానూ వొస్తావని అనుకొంటూనేవున్నా. పాతిక రూపాయ లిస్తాను. తీసుకు రంగూనుకి వెళ్లిపో" అన్నాడా మహాదాత. "నీ పాతికరూపాయలూ నీ దగ్గిరే వుంచుకో. మళ్లీ నిన్ను బాధపెట్టనులే" అని వొచ్చేశాను. స్నేహమంటే అలా వుండాలండి!

రామ — (ఓదార్చినట్టుగా) పోనిలేగాని, ఆ సొమ్ము నేనిస్తాను. పుచ్చుకుంటావా?

మోహ — ఏం? పనిదొరికేటట్టులేదా?

రామ — నీ ఆకారం చూస్తూనే....

మోహ — వారం రోజులనించీ నిద్రాహారాలు తిన్నగాలేవు.

రామ — నిన్ను చూస్తే మా అందరికీ చాలా జాలిగానేవుంది!

మోహ — అదేనండీ, అందరూ జాలిగా వుందని కబుర్లు చెప్పేవారేగాని నే దగ్గిర కొస్తే, ఏమయిపోతామోనని భయపడతారు, ఏం?

రామ — ధైర్యంగా వుండాలోయ్!

మోహ — చెప్పడం సులభమేనండి! నాలా అధోగతి పాలయినతరవాత ప్రయత్నించి చూడండి, కబుర్లకేం!

రామ — నువ్వేం ఏ సోషలిస్టువో అయిపోలేదుకదా! ధోరణి చూస్తే....

మోహ — (వికటంగా నవ్వుతాడు.)

రామ — నీమంచికోసమే చేశారుగాని, నీకు హానిచెయ్యాలని ఎవరి ఉద్దేశమూ కాదుగా! (అంటూ వుంటే, రాఘవయ్యగారూ, రాజారావూ లోపలికొస్తారు. రామయ్య మొదట కొంచెం గాభరా పడతాడుకాని వెంటనే తేరుకొని)....జ్ఞాపకముందనుకుంటాను.... మన మోహనరావు....

రాజా — ఎలా వున్నావోయ్....

రామ — (రాఘవయ్యగారితో) మీతో ఒక్కనిమిషం మాట్లాడాలి. మోహనరావు! నువ్వు గదిలోకివెళ్లి కూచో అమ్మా. (మోహనరావు లేచి లోపలి గుమాస్తాలగదిలోకి వెళిపోతాడు.)

రాఘ — ఏం? మళ్ళీ ఎందుకు రానిచ్చావిక్కడికి?

రామ — పాపం. చాలాబాధపడుతున్నాడు. ఎక్కడ వుద్యోగం దొరికినా, పోలీసులు ఇతని వెనకబడ్డంవల్ల, వుద్యోగం వూడిపోతోంది. జైలునుంచి వొచ్చేసినతరువాతకూడా పోలీసులు ఎందుకు విడిచిపెట్టరో తెలీకుండావుంది! ఒక్కమాటు వాళ్ల నోటీసులో పడితే....

రాఘ — ఇప్పుడు నన్నేం చెయ్యమంటావు!

రామ — మనకి ఇతని సంగతంతా తెలుసుకనక, మనకి పోలీసుల భయమేమీ వుండదు. ఇప్పుడు మనకో గుమాస్తా కావాలిగా!

రాఘ — (నిర్ఘాంతపోయి) మన ఆఫీసులోనే....

రామ — మనమే సహాయం చెయ్యలేకపోతే....అతన్ని చూసే వాళ్లెవరూ లేరు ఈ లోకంలో. మాడిచచ్చిపోతాడు.

న్యాయం

రాఘ — బాధ్యతంతా మనమీద వున్నట్టు మాట్లాడితే యెలా నేరం చెయ్యమని మనమేమీ బతిమాలలేదుకదా !

రాజా — తాచుపాము పగ పడితే ఎలా నాన్నా ? పశ్చాత్తాప పడుతున్నాడుగా !

రామ — చేసిన తప్పుకి తగిన శాస్తి అయింది. నిజంగా చాలా పశ్చాత్తాప పడుతున్నాడు పాపం !

రాఘ — ఇతను లేవదీసుకు పోదలుచుకున్న ఆగ దేమయింది?

రామ — ( బుర్ర గోక్కుంటూ ) మీదగ్గిర దాపరికం పనికి రాదు. ఇంకా వుంది.

రాఘ — ఇప్పుడు మోహనరావుతోటే వుంటోందా ?

రామ — వాళ్ళింటి వ్యవహారాలు మనకెందుకు ? లోకంలో లక్ష జరుగుతూ వుంటాయి.

రాఘ — మన ఆఫీసులో పని కావాలన్నప్పుడు ఆసంగతి మనకి కావాలి. దాని సంబంధం వొదులు కుంటేనే గాని, ఈ ఆఫీసులో కాలెట్టడానికి వీల్లేదు.

రామ — మోహనరావుని పిలవనా ? మీమాట వినేటట్టు చెయ్యగలను !

రాఘ — నేనే చెబుతా. పిలు.

[ రామయ్య గదిలోకెళ్ళి, మోహనరావుతో తిరిగొస్తాడు. ]

రాఘ — ( నిర్మోహమాటంగా ) ఏమోయ్, ఇలా చూడు. మా అబ్బాయీ, నేనూకూడా నీకు మరో అవకాశం ఇవ్వాలను కుంటున్నాం. కాని రెండు సంగతులు స్పష్టం చెయ్యాలి. లోక-

మంతా నీమీద కక్ష గట్టిందనే దురభిప్రాయం పెట్టుకుని బాధపడితే లాభంలేదు. నీ కేదో అన్యాయం జరిగిందన్న అనుమానం వొద్దు లుకో. ఇష్టమొచ్చినట్టు అవినీతికరంగా ప్రవర్తించి, ఫలితం తప్పించుకుని తిరుగుదామంటే కుదరదు. దాని యోగక్షేమాలు అది కట్టుం చేసుకోకపోతే ఇంక సంఘంకేసి చూసే దెవరు ?

మోహ — అవును....కాని నేనో రెండు ముక్కలు చెప్పొచ్చా?

రాఘ — ఊఁ.

మోహ — అన్నిరకాలవాళ్లూ వుంటారు. మొదటి మాటు మమ్మల్ని కొంచెం దయగా చూసి, మాయోగక్షేమాలు విచారించే వేతికింద బెడితే జైల్లో కాకుండా, ఇప్పుడున్నవాళ్లలో పాతిక మందయినా జైలుకి పోరు.

రాఘ — (పెదివి చప్పరించి) నాకేం నమ్మకం లేదు !

మోహ — (పడిన బాధలు జ్ఞాపకం తెచ్చుకుని, ఉద్రేకంతో) నా ప్రాణం తినేసింది. నే నిదివరకటి మనిషినిగాను !

రాఘ — నీ ధోరణి మాకేం ప్రోత్సాహకరంగా లేదు.

రామ — అహహఁ. మాట్లాడే పద్ధతి తెలియక అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నా వంతే.

రాఘ — పాతసంగతులన్నీ మరిచిపోయి, మంచిపేరు సంపాదించుకోడానికి ప్రయత్నించాలి. రెండోది : ఈ స్త్రీతో సంబంధం ఏమీ పెట్టుకోనని వాగ్దానం చెయ్యాలి. ఇదే నీ జీవితాన్ని పాడుచేసింది. ఈ లంపటం వొదిలించుకుంటేనేగాని, నువ్వు బాగుపడవు !

మోహ — కాని....ఇన్నాళ్లూ ఆవిడమీద ఆశతోటే నేను బతుకొచ్చాను. అదీ పోతే నేను బతికేంలాభం!

రాఘ — (కొంచెం మెత్తపడి) కష్టమేననుకో. కాని ఇలాటి ఆఫీసులో కళ్లమూసుకుని ఏ దెలా జరిగితే మాకేం అని వుండ డానికి వీల్లేదు.

మోహ — నేను ఈ జన్మలో ఆవిడని విడిచిపెట్టను.

రాఘ — నీ క్షేమం కోరిన మనిషయితే, ఆవిడకే అర్థమవు తుంది। ఇంకా అధోగతికి ఈడవదు. నువ్వు పెళ్ళి చేసుకోడానికి అవకాశముంటే, అప్పటిసంగతి వేరనుకో. పెళ్ళికి వీల్లేదయ్యె.... పెనిమిటివున్న మనిషి.

రాజ — మహమ్మదీయ మతంలో కలిస్తే సరి. విడాకులిచ్చే సుకుని వివాహం చేసుకోవచ్చు.

రామ -- తురకల్లోనే! .... శ్రీరామచంద్రా.

రాజా -- తిరిగి హిందువు లయిపోవొచ్చునోయ్.

రాఘ -- ఆవిడని పిలు. (మోహనరావు బయటకెళ్ళి సుందర మ్మతో కలిసి లోపలి కొస్తాడు) నీతో ఓ సంగతి చెప్పాలని పిలి పించాను. మోహనరావు మీద జాలికొద్దీ అతనికి మళ్ళీ ఉద్యోగ మివ్వాలని వుంది. నీకు ఇతనంటే ఇష్టమేనా?

సుంద — ఆ!

రాఘ -- ఇతని పురోభివృద్ధికి అడ్డు పడవుకదా!

సుంద — అవసర మయితే, ప్రాణమిస్తా.

రాఘు -- అయితే ఇతన్ని విడిచిపెట్టి వెళ్ళిపో. ఇదే నువ్వు చెయ్యగల గొప్ప మేలు.

సుంద — ( తెల్లబోతుంది )

మోహ — నిన్ను నా ప్రాణముండగా వొదలను.

రాఘు -- మరోదారి లేదు.

సుంద -- నాగతి ఇంతే అన్నమాట.

రాఘు -- అతని పురోభివృద్ధికి నీ త్యాగం అవసరం !

[ పైన అలికిడి ]

రాఘు — ఎవరక్కడ ?

రాము -- ( సుం॥ మో॥ లతో ) మీరిద్దరూ లోపలికి వెళ్ళండి. ( ఇద్దరూ లోపలికి వెళ్ళిపోతారు. వెళుతూవున్నప్పుడు, మోహనరావు తన ఖండువా మరిచిపోతాడు. అదెవరూ గుర్తించరు. )

[ పోలీసు ఇనస్పెక్టరు ప్రవేశిస్తాడు ]

పో. ఇ — ఇక్కడ ఇదివరకు అరెస్టయిన గుమాస్తా ....

రాఘు — ( ధీమాగా ) ఏమి అతని సంగతి ?

పో. ఇ — ఈమధ్య కనిపించడం మానేశాడు !

రాజా — రోజూ మీకు కనిపిస్తూ వుండాలా ?

పో. ఇ — నేరస్థులందరి ఆచోకీ మాకు తెలిసుండాలి. ఈమధ్య ఎవరో దొంగసర్టిఫికెట్టుతో ఉద్యోగం సంపాదించినట్టు ఫిర్యాదొచ్చింది.

రాజా — అయితే ?

పో. ఇ — పాతఫోర్జరీ నేరస్థుల్నందరినీ వాకబు చేస్తే దొంగ బయట పడొచ్చు.

రాజా — అంటే ఓమాటు నేరం చేస్తే ఇహ వాళ్ళని నిద్ర పోనివ్వరన్న మాట !

పో. ఇ — మేము చేసే దేముంది ? తీసుకెళ్ళి, ప్రశ్నించి, అనుమానం తీరిపోతే పంపించేస్తాముగా !

రాజా — వూళ్ళో ఎక్కడ పోర్జరీనేరం జరిగినా, ఇతనిమీదకి రావలసిందేనా ?

పో. ఇ — మాపని మేం చేసుకోకపోతే ఎలా చెప్పండి ! అత నేమన్నా మీకు కనిపించాడా ?

రాఘు — మేం ఇప్పుడు చాలా పనితొందరలో వున్నాం .... తరవాత మళ్ళీ కనిపిస్తే ....

పో. ఇ — నేరస్థుణ్ణి దాచితే ....

రాఘు — ( కఠినంగా ) నే నెవరినీ దాచలేదు. అనవసర ప్రశ్న లకి జవాబు చెప్పవలసిన బాధ్యత లేదు.

[ పోలీసు ఇనస్పెక్టరు దృష్టి మోహనరావు ఖండువామీద పడుతుంది. " పరేలెండి. వెళ్ళి వస్తా " అని పైకి వెళ్లుతున్నట్టే బయలుదేరి అకస్మాత్తుగా వాళ్లన్న లోపలిగదిలోకి వెళుతాడు. ]

రామ — ( గాభరా పడుతూ ) అది గాదు దారి .... యిటు, యిటు.

[ లోపలినించి " ఎవరు వారు " అని ధ్వని. అరనిమిషం అంతా నిశ్శబ్దం. మోహనరావుని చేతిలో ఇరికించుకొని పో. ఇ. పైకొస్తాడు. ]

రాజా — ఈమాటుకి వొదిలెయ్యండి !

పో. ఇ — నాకా అధికారం లేదు.

రాజా — మళ్లీ పట్టుకున్నారంటే అతని పనయిపోతుంది. జన్మంతా ఇలా జరగవలసిందే.

మోహ — ఆ భయం లేదులెండి! మొదటిశిక్ష ఎప్పుడు పడిందో, అప్పుడే నాశనమయిపోయాను. ( అని వికటంగా నవ్వుతాడు )

[ పోలీసు ఇ. మాట్లాడకుండా మోహనరావుని పట్టుకుని ముందుకి సాగిపోతాడు. ఓ నిమిషం అంతా నిశ్శబ్దం. పైన "దబ్బున" పడిన చప్పుడు. "రామ రామ" అని పోలీసు ఇ. మాట వినిపిస్తుంది. రామయ్య బయటికి పరుగెడతాడు. రామయ్య, పో. ఇ. దెబ్బతిన్న మోహనరావుని మోసుకొస్తారు. బట్టలమీద రక్తం చిమ్మి వుంటుంది. ]

రాఘు — ఏమయింది ?

పో. ఇ — కిందికి ఉరికాడు. తలకి బలమైన దెబ్బ తగిలింది.

రాజా — ఏం పని చేశావోయ్ !

పో. ఇ — వెఱ్ఱితనం : పైగా - ఏమి ముంచుకుపోయింది ? ఓవేళ శిక్షపడినా, ఓయేడో, రెండేళ్ళో పడును. అంతేగా !

రాజా — అంతే నంటారా ?

[ ఈ గడబిడ విని లోపలినుంచి సుందరమ్మ బైటికొస్తుంది. ఈ దృశ్యం చూసి నిర్ఘాంతపోతుంది. ]

సుంద — అంతా అయిపోయింది. చివరికి చంపేశారూ ?

రామ -- చేతులారా నిండుప్రాణాన్ని తీసుకున్నాం గదా ! మొదటే క్షమించి వూరుకుంటే ఇంతవరకూ రాకపోను.

[ సుందరమ్మ కూచుని, మోహనరావు తల తన వొడిలో పెట్టుకొని ప్రాణముందో లేదో నని పరీక్ష చేస్తుంది. రామయ్య ఆదుర్దాగా చూస్తాడు. సుందరమ్మ పెదవి విరుస్తుంది. ]

సుంద — అంతా అయిపోయింది ! ఒక్క తప్పుకే ప్రాణం బలితీసుకుందే. ఏమి సంఘం ! ఏమి న్యాయం ?

[ తెర ]

## వీర భారతం (1857 భారతీయ స్వాతంత్ర్యసమరం)

రచన: **పురిపండా అప్పలస్వామి**

నాయకులూ ప్రజలూ సిపాయిలూ చూపిన వీరత్వమూ, ఇంగ్లీషువాళ్ళు చేసిన దారుణ రాక్షస కృత్యాలూ కళ్ళకి కట్టినట్టు వివరిస్తుందీ గ్రంథం.

తెలుగులోనే కాదు ఏ ప్రాంతీయభాషలోనూ ఇలాంటి గ్రంథం ఇంతవరకు వెలువడలేదు. విప్లవానికి సంబంధించిన 17 చిత్రాలున్నాయి - క్యాలికో బైండు వెల రు. 6/-

## వంటింటి సౌభాగ్యము

అనువాదం: **అద్దేపల్లి వివేకానందాదేవి**

"రుచిగాను శుచిగానూ, వండి తినేఅలవాటు పల్లెస్త్రీలకు నేర్పాలనికృషి చేస్తున్న మాబోటివారికీ పుస్తకం చాల ప్రయోజనకారి" — శ్రీమతి దుర్గాబాయి దేశ్ముఖ్.

దక్షిణ భాషాపుస్తకసంస్థవారి ఆధ్వర్యమున ప్రకటితము.

(సోల్ డిస్ట్రిబ్యూటర్సు: సదరన్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు, 13 నరశింగపురంవీధి మద్రాసు - 2,

వెల రు. 1.25

## ఛొమాణొ ఆఠొ గుంఠొ

అనువాదం: **పురిపండా అప్పలస్వామి**

పకీర మోహాన సేనాపతి ఒడియానవలకి అనువాదం. చక్కని హాస్యమూ నిశితమైన వ్యంగ్యమూ రచయిత సొమ్ము అనిపిస్తుంది. వెల రు. 2.50